# కడప జిల్లా ఆధునిక పద్య కవులు - కవితాతత్త్వం

## ద్వితీయాధ్యాయం

## ప్రబంధ యుగం (రాయల కొలువు కవులు)


| వరుస సంఖ్య | విషయము | పుట సంఖ్య |
|---|---|---|
| ప్రబంధ యుగం కవులు | | |
| 1. | అల్లసాని పెద్దన | 37 |
| 2. | రామరాజ భూషణుడు (భట్టుమూర్తి) | 44 |
| 3. | అయ్యలరాజు రామభద్రుడు | 47 |
| 4. | బొడ్డుచర్ల తిమ్మన - వెంగనలు | 51 |
| 2. ముడియం కవులు | | |
| 1. | నారన - సూరన కవులు | 51 |
| 2. | రామప్ప కవి | 55 |
| 3. | వెంకటరమణ కవి | 57 |
| 2.3. | తర్వాతి కాలపు కవులు | |
| 1. | కవయిత్రి మొల్ల | 61 |
| 2. | మట్లి అనంతరాజు | 63 |
| 3. | అయ్యల రాజు నారాయణ మాత్యులు | 67 |

| | | |
|---|---|---|
| 4. | 1. అయ్యల రాజు అయ్యలాఖ్యులు<br>2. అయ్యల రాజు భాస్కరఖ్యులు<br>జంటకవులు | 68 |
| 5. | వేమన - శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములు | 70 |
| 6. | కవి చౌడప్ప | 79 |
| 7. | శ్రీధర తిరుపతయ్య | 81 |
| 8. | చింతకుంట కోదండరామకవి | 81 |
| 9. | వల్లూరు నరసింహ కవి | 81 |
| 10. | పొన్నతోట ఔబిళ కవి | 82 |
| 11. | వేంకటరమణ కవి | 82 |
| 12. | కమలాపురం కృష్ణయ్య | 83 |
| 13. | శ్రీధర మల్లె వెంకట్రామయ్య | 83 |
| 14. | చితారు గంగాధర కవి | 84 |
| 15. | కొమ్మద్ది వెంకట సుబ్బయ్య | 84 |
| 16. | కొళ్ళపాటి గురవయ్య | 84 |
| 17. | ధరణి వెంకట రామయ్య | 84 |
| 18. | బెడుదూరు రామాచార్యులు | 84 |
| 19. | నక్కలపాటి సంజీవప్ప | 85 |
| 20. | కామనూరు కృష్ణయ్య | 85 |
| 21. | సి.పి.బ్రౌన్ | 85 |

# 2. ప్రబంధ యుగం

సంస్కృత పురాణేతిహాసాల కావ్య నాటకాల ఆంధ్రీకరణయే ధ్యేయంగా సాగిన తెలుగు పద్య కవిత్వం స్వతంత్రించి ఒక ప్రత్యేక పద్ధతిలో సాగిన కాలాన్ని ప్రబంధ యుగం అన్నారు. ఈ కాలంలో తెలుగు కవిత్వం సందర్భానికి నిలయంగా భాసిల్లింది. ప్రబంధ మంటే ఒక నిర్దుష్ట ప్రక్రియకు రూఢమైన రచన అని అర్థం. భాషాంతీకరణము లేకుండా వస్తువు నెక్కడ నుండి గ్రహించినా కల్పించినా ఆలంకారిక భాష, వర్ణనా ప్రాగల్భ్యం రసాభినివేశం అవధులులేని ఊహా విహార లక్షణం గల కావ్యాన్ని ప్రబంధంగా పేర్కొనవచ్చు.

అంతేకాక శ్రీకృష్ణదేవరాయల కాలంలో దేశం సుభిక్షంగా వుండింది. ప్రజలు శాంతి సౌభాగ్యాలతో తులతూగే వారు. ప్రజలు విలాసవంతమైన జీవితం గడిపేవారు. అందుకే దానిని స్వర్ణయుగమన్నారు. "దేశభాషలందు తెలుగులెస్స" యను నానుడి స్థిరపడడంతో తెలుగు భాషా స్రవంతి నూతన తరంగ శోభితమై రసాలంకార వర్ణనలతో శైలితో, భావనాశక్తితో, అనేకానేక విలాస విన్యాసాల ప్రదర్శింపగల ప్రక్రియకు మూలమై ప్రబంధ రచనలకు దారిచూపింది.

## 1. అల్లసాని పెద్దన

ఈ ప్రబంధ ప్రక్రియను తొలుత చేపట్టినవాడు ఆంధ్రకవితా పితామహుడైన అల్లసాని పెద్దన. ఈయనది కడప జిల్లా కమలాపురం తాలూకాలోని పెద్దనపాడు గ్రామం. ఆ గ్రామంలో అల్లసాని వారి తాంబూలమనే వివాహ సమయాలలో తొలుత అందించే తాంబూల ఆచారముంది. పెద్దన పేరుతో పశువుల త్రాగునీటి గుకర్మమను నొక చెఱువుంది. ఆ ప్రక్కన పెద్దన గురువు గారైన శఠగోపయ తండ్రులవారి నివాసస్థలం కోకటం అనే గ్రామముంది. ఆ గ్రామాన్నే రాయల నుండి పెద్దన అగ్రహారంగా గ్రహించాడు. ఇన్ని నిదర్శనాలున్న పెద్దనది బళ్లారికి దగ్గరగా గల దోర్నకల్లని అద్దంకి సమీపంలోగల మరొక గ్రామమని కొందరు అప్పడప్పడు వెలిబుచ్చడం జరుగుతోంది. ఆధారాలు లేని కారణంగా వాటి నెవరూ పట్టించుకోవడం లేదు.

పెద్దన వ్రాసిన ప్రబంధ కావ్యం మనుచరిత్ర. చిరకాలం మనగలగలిగిన ప్రబంధ కావ్యాలలో మనుచరిత్ర మొదటిది.

కవుల పాండితీ పాటవాల ప్రాభవాలు గుర్తించి ఆస్థానానికాహ్వానించి అదిష్టలను చేసే కృష్ణదేవరాయల కాలమది. అల్లసాని పెద్దన ఆ విధంగా విజయనగరంలో చేరినవాడే. అట్లా చేరిన కవులు అష్టదిక్కులుగల కవితా సామ్రాజ్యాని కధినాయకులై అష్టదిగ్గజాలుగా చరిత్ర సృష్టించారు.

పెద్దనను మార్కండేయ పురాణములోని స్వారోచిష మనుసంభవ కథను వ్రాయమని రాయలవారు కోరిరి. పెద్దన వ్రాసిన ఈ ప్రబంధమే మనుచరిత్ర కవులందరికి ఈ గ్రంథము వరవడి అయ్యింది. ఏదో ఒక పురాణాంతర్గత కథను స్వీకరించి శృంగార రసప్రాధాన్యముతో అష్టాదశ వర్ణనలతో శ్లేష, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి లాంటి అలంకారాలతో శిల్పచాతుర్యం ప్రతిబింబించులాగ ఇంపుతళుకొత్తు కావ్యము. ఆనాటి వారికి నమూనా అయింది. నన్నయ ప్రసన్న కథాకలితార్థ యుక్తికి పాత్ర పోషణలో తిక్కన నాటకీయతను చేర్చి ఎఱ్ఱన, శ్రీనాథుల వర్ణనా వైభవము నాచన సోముని సంవాద చమత్కారము తన కవితలో మేళవించిన వాడు పెద్దన. అల్లసాని వాని అల్లిక జిగిబిగి అని, శిరీష పేశల సుధామయోక్తులని ఇతని కవితను ప్రస్తుతించారు. మానవ జీవితములో ముఖ్యమైన శృంగార వైరాగ్యములకు ప్రతినిధులుగా వరూధిని ప్రవరాఖ్యుల పాత్రలను ఈయన మలచినాడు. ఈ రెండు పాత్రల సంవాదం చూస్తే పెద్దనగారి చతురవచోనిధిత్వం ప్రస్ఫుటమౌతుంది.

పెద్దన వ్యక్తిత్వం గంభీరమైనది. రాయలు తనకు కృతిని వ్రాయమని కోరినప్పుడు

"నిరుపహతి స్థలంబు రమణీప్రియ దూతికతెచ్చి ఇచ్చు కప్పురపు విడెము" మొదలగునవి ఉండాలని "ఊరక కృతుల్ రచియింపుమటన్న శక్యమే అని పెద్దన ప్రశ్నించడం అతని వ్యక్తిత్వానికి రసిక హృదయానికి నిదర్శనం. రాయలు కవిని గౌరవించుచూ గండపెండేరాన్ని ఇచ్చు సందర్భములో పెద్దన ఉత్పలమాలికలో "పూతమెరుంగులున్ పసరుపూప బెడంగులు చూపునట్టి వాకైతలు" అను పద్యమును ఆశువుగా చెప్పాడు. కావ్య శిల్పములో ఏది ప్రధానమో ఇందులో పేర్కొన్నాడు. ఇతని కవిత్వం అక్షర సంయోజనంతో శ్రుతి మనోహరమై కావ్య కళకు చిత్రకళ జోడు కట్టినదా అనిపించు నట్లుండును. రాయలు అతని కవితా పాండిత్య గరిమకు మెచ్చి గండపెండేరమును స్వయముగా కాలికి తొడిగెనని ప్రతీతి.

వసుచరిత్ర కారుని కంటె ముందే సంగీత రహస్యాల నెరిగినవాడు పెద్దన. పెద్దన కాలంలో వాడుకలో వున్న సంగీతం పలికించే వీణ ఈనాటిది వలె గాదట. ఒక్కొక రాగానికి ఒక్కొక్క సారి

మెట్లు సవరించవలెనట. రామరాజభూషణుడా పద్ధతిని మార్చి యిప్పటి వీణెను కూర్చినాడట. ఈ విషయం సంగీత మర్మజ్ఞులకు తెలుస్తుంది. అయినా పెద్దన మనుచరిత్రలో ఈ క్రింది పద్యం గమనించండి.

శా॥ వాలారుం గొనగోళ్ల నీవలసతన్ వాయించుచో నాటకున్
మేళంబైన విపంచి నిన్నమొదలున్ నీ వంటమిం జేసి యా
యాలాపంబె యవేళ బల్కెడు బ్రభాతాయాత వాతాహతా
లోలత్తంత్రుల మేళవింప గదవే లోలాక్షి దేశాక్షికిన్.

నాటక రాగానికి మేళవించిన మెట్లు దేశాక్షికి సరిపోవు కాబట్టి దేశాక్షి రాగానికి వేరుగా మెట్లు సమకూర్చవలెనట.

మనుచరిత్ర ప్రబంధంలో వస్తు ఏకవాక్యత ప్రధానంగా వుండి వస్తు సంపత్తికి కావలసిన పాత్ర పోషణ, పాత్ర చిత్రణలో లోకవృత్తా ప్రతిబింబ స్వభావం మనకు ప్రధానంగా కన్పిస్తుంది రసోన్ముఖమైన శిల్పం ఆనంద ధ్యేయంగా వుండి ఆహ్లాదం ఉపాదేయం సాగింది. అలంకారాలు ఉపమా మూలాలుగా సరసోక్తిగా కొన్న యెడల ప్రౌఢోక్తిగా భాసిల్లాయి. మార్గం శ్లిష్టోక్తి. అంతేకాక పెద్దన శబ్దార్థ గుణ శ్లేషకు రసానికి తన కవిత్వంలో పెద్దపీట వేసాడు. అందుకే ఆయన ఆంధ్ర కవితా పితామహుడు ఆయన మనుచరిత్ర మనచరిత్రగా ప్రబంధ రచనకు నాంది పల్కింది.

అట్టి ఆంధ్రభోజుని కొల్వునగల అష్టదిగ్గజములలో ముప్పురు కడప ప్రాంతము వారుండి రనిన ఈ గడ్డ సాహితీ సేద్యమున కెంత సారవంతమో తెలుసుకోవచ్చును.

అష్టదిగ్గజములలో మొదటి స్థానము కమలాపురం తాలూకా కోకటం నివాసి అల్లసాని పెద్దనదే. ప్రబంధన రచన కితడే మూల పురుషుడు. మనుచరిత్రము, వసుచరిత్రము, ఆముక్తమాల్యద, పాండురంగ మహాత్మ్యము, శృంగార నైషధము అను పంచ కావ్యాలలో పెద్దన మనుచరిత్రదే ప్రథమ స్థానము. చంద్రగిరిలో రహస్యంగా పెరిగిన రాయలకీతడు సహాధ్యాయి. మంచి మిత్రుడు. శఠకోపయతీంద్రుల శిష్యరికంలో గొప్పరాజనీతిజ్ఞుడగును. రణవ్యూహరచనా ధురంధరుడుగను రూపుదిద్దుకొన్నాడు. కనుకనే మనుచరిత్రంబందుకొనువేళ తన మత్తవేదండమును నిలిపి చేయూత

నిచ్చి పై కెక్కించుకొని ఊరేగినారు. రాయలు సంస్కృతాంధ్రములందు సమ ప్రతిభతో ఆశు కవిత్వము చెప్పగల ధీమంతునకు నవరత్నఖచిత గండపెండేర మిచ్చెద ముందుకు రమ్మని పిలువ ఎవ్వరునూ సాహసించలేదట. అప్పడు రాయల వారు ఉత్పలమాలలో

ముద్దుగ గండపెండియరమున్ గొనుడంచు బహూకరింపగా
నొద్దిక నాకొసంగుమని యొక్కరు ముందుకురారు యేలొకో

అనినంతనే పెద్దన లేచి

పెద్దనబోలు పండితులు పృథ్విని లేరని, నీ వెఱుంగవే
పెద్దన కీదలంచినను బేరిమి నాకిడు కృష్ణరాణ్నృపా!

అని పూరించి వెనువెంటనే కవితా పాకమును గూర్చి సంస్కృతాంధ్రములు మేళవించి

పూతమెఱుంగులుం బసరుపూప బెడంగులు జూపునట్టివా
కైతలు జిగ్గునిగు నెనగావలె గమ్మున గమ్మనన్నలెన్

అంటూ మొదలు పెట్టి ఒక దీర్ఘ బహుపదోత్పలమును - చేతలు చల్లజేయవలె జల్లన జల్లవలెన్ మనోహర ద్యోతక గోస్తనీ ఫల మధు ద్రవ గోఘృత పాయ సప్రసారాతి రస ప్రసార రుచిర ప్రసరంబుగ సారేసారెకున్.

అని ఆశువుగా పద్యవల్లిక నల్లి సభా సదుల నాశ్చర్యపరచి గండపెండేరమును రాయల చేతుల మీదగ తన కాలికి దొడిగించుకొని "ఆంధ్ర కవితా పితామహుడు" అని బిరుదు బడసెను.

సప్త సంతానములలో బ్రశస్తి గాంచి
ఖిలము గాకుండ నది ధాత్రి కృతియగాన
గృతి రచింపుము మాకు శిరీష కుసుమ
పేశల సుధామయోక్తుల బెద్దనార్య

అని తన మనసులోని మాటను రాయలవారు వెలిబుచ్చినారు అంతేగాదు.

345408

మనువులలో స్వారోచిష

మను సంభవ మరయరస సమంచిత కథలన్

వినవింపు కలిధ్వంసక

మనఘా! భవచతుర రచన కనుకూలంబున్

అని కూడా సూచించినాడు, తదనుగుణంగా "మను చరిత్ర" వ్రాసినాడు పెద్దన. ఆ కృతి స్వీకారము నాడు పెద్దన కవీంద్రుని ఊరేగింపు పల్లకి దండెను రాయలే స్వయముగా బట్టెనట. అల్లసాని వారి జిగిబిగి అల్లికను ఆయన యెంతగా దర్శించిరో మరి కావ్యమున నాయికా వర్ణనము అసామాన్యము. కాని పెద్దన కథా నాయకుడైన ప్రవరుని వర్ణించిన తీరు హృద్యము.

ఆపురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞ మూర్తిభా

పరశేష, భోగి, వివిధా ధ్వర నిర్మల ధర్మ కర్మదీ

క్షాపర తంత్రు, డంబురుహ గర్భకులా భరణం బనారతా

ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుడలేఖ్య తనూ విలాసుడై

వాని చక్కదనము వైరాగ్యమున జేసి

కాంక్ష సేయు జార కామినులకు

భోగబాహ్యమయ్యె బూచిన సెంపెంగ

పొలుపు మధుక రాంగనలకు బోలె

అంటారు. సారస్వతాభిలాషులెల్లరు వరూధినీ ప్రవరాఖ్యమును పలుమార్లు చదువుకొంటారు. "అటజని గాంచె భూమి సురుడంబర చుంబి" వంటి పద్యాలు కంఠస్థము జేసి సభలలో వల్లిస్తూంటారు; అల్లసాని వారి వచనము సైతం జిగిబిగి కలది. మచ్చునకొక నాలుగు పంక్తుల జాతము.

స్వస్వప్రవర్ధిత వర్ధిష్ణు ధరణీరుహ సందోహ

దోహద ప్రధానాసమానఖేల దైలబిల విలాసినీ

విలాప వాదాల తులా కోటి కలకలా హూయ

మాన మానస మదాలస మరాళంబగు రజతశైలంబు

నోలంబులం గాలగకు విహార ప్రదేశంబు లంగస్న



RS
T
894·813108
N164

UNIVERSITY LIB... TIRUPATI

సంసృతి క్లేశంబులు వాయు వే?

కుబేరుని కాంతలైన యక్ష విలాసినులు రజత శైలంపై మొక్కలు నాటి వాటి ఎదుగుదలను స్వతహాగా చూసుకొంటూ ఏవేవో ఆట - పాటలతో విహరిస్తున్నారు. ఆ ఆడవారి అల్లరి మానస సరోవరంలోని రాయంచలకు తమజాతి ఆడుహంసల సవ్వడిగా వినబడి రివ్వున అక్కడికి ఆకర్షింప బడ్డాయి. ఆ వెండి కొండల చరియలన్నీ శివుని విహార ప్రదేశాలు. అవి చూస్తే సాంసారిక దుఃఖాలు నశిస్తాయి గదా? ఇట్టి ఆహ్లాదకర భావనకు గనులు పెద్దన వచనములు. పెద్దన వ్రాసిన మరియొక గ్రంథము "హరికథా సారము" ఈయన కవిత్వమునకు మెచ్చి రాయలు కోకట గ్రామాద్యనే కాగ్రహారములు కానుకగా యిచ్చినాడు. కవికి ప్రోత్సాహమెంతైనా అవసరం అంటారు పెద్దన.

నిరుప హతి స్థలంబు, రమణీ ప్రియ

దూతిక తెచ్చి యిచ్చుక

ప్పురవిడె, మాత్మకింపయిన భోజన

ముయ్యల మంచ మొప్పత

ప్పరయు రసజ్ఞ లూహ తెలియంగల

లేఖక, పాఠకోత్తముల్

దొరికిన గాని యూరక కృతుల్

రచియింపు మటన్న శక్యమే.

సౌకర్యముల మాటేమోగాని రసజ్ఞులై ఒప్పతప్పరయు పాఠక లేఖ కోత్తములు మాత్రము అవసరమే గదా!

రాయల అనంతరం ఆయనలేని లోటుకు బహుధా పరితపించాడు పెద్దన.

ఎదురైన చోదన మదకరీంద్రము నిల్పి

కేలూత యొసగి యెక్కించుకొనియె

మనుచరిత్రంబందు కొనువేళ పురమేగి

బల్లకి తనకేల బట్టియెత్తె

కవిగండ పెండేరమున కీవె

తగుదని నాదు పాదమున దొడిగె

కోకట గ్రామాద్యనే కాగ్రహారముల్

కోరిన సీమల యందొసంగె

ఆంధ్ర కవితా పితామహా అల్లసాని పెద్దన

కవిచంద్రయని నన్నుబిలుచునట్టి

కృష్ణరాయలతో దివికేగ లేక

బ్రతికియుంటిని జీవచ్ఛవంబు నగుచు

అని వాపోయినాడు శేష జీవితమును తిరుపతి నందు గడిపి క్రీ.శ. 1540 ప్రాంతమున దేహము చాలించినాడు పెద్దన.

## 2. రామరాజ భూషణుడు

రామరాజ భూషణుడు కావ్యాలంకార సంగ్రహము నరసభూపాలీయము వసుచరిత్ర హరిశ్చంద్ర నలోపాఖ్యానము (ద్వ్యర్థి కావ్యం) అను మూడు కావ్యాలు రచించాడు. అయితే ఒక చోట ఈయన భట్టుమూర్తి తాను తన పేరును వాడడం చేత ఈయన వేరేమోననే అభిప్రాయాన్ని కల్గించాడు. అయితే భట్టుమూర్తియే రామరాజ భూషణుడుగా నిర్ణాయకమైంది. వంశ వృక్షావళి ప్రకారం ఈయన తిమ్మరాజు పుత్రుడు సూరపరాజు పౌత్రుడు.

రామరాజ భూషణునిది భట్టుపల్లె. ఇది ఎక్కడిదను వాదోపవాదాల తర్వాత భట్టుపల్లె కడప జిల్లా పులివెందలకు సమీపమున నున్న కసనూరు గ్రామంగా గుర్తించి ఈయనను కడప జిల్లా కవులలో చేర్చారు. కృష్ణదేవరాయల కాలంలో ఈయన యువకుడు. వారి తండ్రిగారు విజయ నగరములో జరుగు సరస్వతీ మహోత్సవాలలో పాల్గొంటూ రాయల అనుగ్రహం పొంది అక్కడ స్థిరపడ్డాడు. అందువల్ల రామరాజ భూషణుడు రాజాస్థానములో వుండుట వలన పెద్దన కవీంద్రుని చల్లని చూపులలోబడి ఆయననే గురువుగా యెన్నుకొని కావ్యరచనకు పూనుకొన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈయనకు సంస్కృతాంధ్రములలో పాండిత్యము, ఆశుకవితాశక్తి పద్యస్ఫూర్తి ధారణాశక్తి గల వాడగుటవల్ల అవధాని అని కూడా ఈయనను పేర్కొన్నారు. వంశపారంపర్యముగా ప్రబంధ పఠనా రచనా ధురంధరత్వముచే ప్రబంధకము కారుగా పేరుబడి రాయలచే భట్టుపల్లెను స్వీకరించి నారట.

వసు చరిత్ర శబ్దార్థ చమత్కారాలకు శబ్ద చిత్రాలకు గని వంటిది. శబ్ద చిత్రము ఇంత విపులంగా గల కావ్యమింకొకటి తెలుగున లేదనవచ్చు. అందుకే నవయుగ కవి చక్రవర్తి శ్రీశ్రీ వెల్లువ వచ్చి తెలుగు కావ్యాలన్నీ కొట్టుకపోయినా వసుచరిత్ర మిగిలితే చాలు తెలుగు భాషా సముద్ధరణకు అని అన్నాడు.

సాహిత్యమన్న భట్టుమూర్తి అభిరుచి యెట్టిదో ఈ క్రింది కంద పద్యము వల్ల మనం గ్రహించవచ్చు.

వీనుల విందై యమృతపు
సోనల పొందై యమంద సుమచల దళినీ
గానము క్రందై యాస్వన
మానంద బ్రహ్మమైన నధిపతి పలికెన్ (2 - 14)

ఇక భట్టుమూర్తి సంగీతములో గల అభినివేశము వర్ణింప వీలులేనిది. గ్రంథమంతయు అందుల కుదహరింపవచ్చును. మచ్చునకు గొన్ని

ఇది సంధింపగ వేళయందు వసు రాజేంద్రుండు నీరంధ్ర, నీ
రదవార ప్రతిసీర వెల్వడిన తారాభర్త లీలన్, లతా
చ్ఛద సంచారిక బాసి నిల్చెనెదుటన్ సారంగ రాగ భ్రమ
న్మద భృంగీరుతి వందిమాగధ కథా మాధుర్యమున్ దెల్పగన్.

"సారంగ రాగ భ్రమన్మద భృంగీరుతి" అన్న విశేషణం యిక్కడ ప్రాధాన్యత సంతరించుకొంది ఆడు తుమ్మెదల ఝుంకారము సారంగ రాగముతో చొల్లుట రసిక నణీయము ఆనాడు వందిమాగధులు రాజులను పొగడుట సారంగరాగములోనేనట. మగ తుమ్మెదల అను రాగాన్ని చూరగొనడానికి, వాటి మెప్పదలకు ఆడు తుమ్మెదల చేసే ప్రయత్నమది.

స్త్రీలకు సంగీతము, పురుషులకు సాహిత్యము తగిన విద్యలట. ఆ మర్మమెరిగిన భట్టుమూర్తి గిరిక పాత్రలో సంగీతము వసురాజు పాత్రలో సాహిత్యము మేళవించి రెంటిని మన కందించినాడు.

అతి చిన్నదైన ఉపరిచర వసువు యొక్క వస్తువు కథగా తీసుకొని తెలుగు భాషకు స్థిర యశస్సును సంపాదించి పెట్టిన రామరాజ భూషణుడు భట్టుమూర్తి ధన్యజీవి.

సాహిత్యానికి యెంత ప్రాముఖ్యముందో, సంగీతానికి కూడ అంతే ప్రాముఖ్యం వుందని నిరూపించిన కావ్యం వసుచరిత్ర. ప్రతి పద్యాన్ని శ్రుతిచేసి వీణపైగాని గాత్ర సంగీతరూపంగా గాని పాడవచ్చును. ఏ దేశములోగాని ఏ భాషలోగాని ఇలాంటి అపూర్వమైన కావ్యము పుట్టలేదు. జ్యోతిష శాస్త్రం, యోగశాస్త్రం, శబ్దార్థాలంకార ప్రయోగం, శ్లేష పోషణ, ధ్వని కల్పనం, సంగీత, సాహిత్య సమ్మేళనం, మొదలగు వాటిలో భట్టుమూర్తికి అబ్బిన పాండిత్యం అనన్య సాధ్యం - విలాసవంతమైన భావనాశక్తి

పతాక స్థాయికి చేరినది. ప్రతి పద్యము ఒక రస గుళిక, తెలుగు కవులలో ఈ వసు చరిత్రను అనుకరించి వ్రాసిన ప్రబంధాలను పిల్ల వసు చరిత్రలని విమర్శకులంటారు. అంబలత్తారు మయ్యన్ అను నతడు వసుచరిత్రను తమిళములోనికి అనువదించాడు. కావలి వెంకటస్వామి కొన్ని సన్నివేశాలను ఆంగ్లములోనికి అనువదించాడు. కాళహస్తి కవి శ్రావ్యము గను "పరసూరి" యను కవి నాటకముగను సంస్కృతములో వ్రాసుకున్నారు. ఆనంద గజపతి తన ఆస్థానములో వసు చరిత్రను పండితులకు పరీక్షగా పెట్టేడట. వసు చరిత్రకు ఎన్నో వ్యాఖ్యానములు విమర్శనా గ్రంథాలు వెలసినాయి.

వసు చరిత్రకు ఎన్నో వ్యాఖ్యానములు విమర్శనా గ్రంథములు వెలసినవి. వసు చరిత్రలోని లలనా జనాపాంగా - అలిగా పంచమ మేవగించిన - ఒక చాయ ననపాయు - వీనులవిందై - తరువుల పొంత - తన కప్పనెరికొప్ప - నానాసూన వితాన - స్వైర విహారధీర - మెరుగొప్ప - హరిదంభోరుహ - ఆ జాబిల్లి వెలుంగు - మొదలగు పద్యాలలో దేనిని గ్రహించి చూచిన భట్టుమూర్తి కవితా కళలో ఎంత సాధించాడో అర్థమగును. కథకోసం సులభముగా అర్థమగుట కోసం వసుచరిత్రను చదివితే నిరుత్సాహము కల్గుతుందని కొందరంటారు. కాని ఏకళలోనైనా కవిత్వములో నైనా కమనీయతను గుర్తించడానికి తగిన అర్హత, ఆసక్తి, పాండిత్యము ఉండాలి కదా. కల్పనా చాతుర్యముతో పదాల శిల్పంతో నగిషి చేసినట్లు చేయడమే భట్టుమూర్తి ప్రయత్నం. అందుకే భట్టుమూర్తిని కవులకే కవి అని అంటారు. అప్పటికే సూరన "రాఘవ - పాండవీయం" అను రెండక్షరములు వచ్చు ద్వర్థి కావ్యం వ్రాసి వుండుట గమనించి మూర్తి కూడ హరిశ్చంద్ర నలోపాఖ్యానం ద్వర్థి కావ్యము వ్రాశాడు. ఇందులో శబ్ద శ్లేషలు అర్థ శ్లేషలు కవులు ఉపయోగిస్తారు. ప్రతి పద్యము రెండు కథలల్లోని విశేషాలను తెలుపుతూ సాగుతుంది అర్థ శ్లేష ఘటనలో భట్టుమూర్తి నేర్పరి.

భట్టుమూర్తి అర్థశ్లేష ఘంటన అద్భుతమైనది. పుష్పగిరి తిమ్మన రామాయణాంతర్గత పాత్రయగు హనుమంతుని గురించి ప్రబంధ సమీర కుమార విజయము అనే కావ్యము వ్రాశాడు. ఈ కథలోని సన్నివేశాలను రూపొందించడంలో ఎన్నో సంస్కృత రామాయణాలను పరిశీలించినాడు. అంజనేయ చరిత్రకు ఇది మూల గ్రంథం. హనుమంతుని కథలో సంఘటనలు అనేకం ఉండడం వలన ఇది ఏడు ఆశ్వాసముల కావ్యమైనది. తిమ్మన కవిత్వం ధారాశుద్ధితో సాగుతుంది. అద్భుతమైన పాండిత్యంతో చందస్సుతో అనేక విచిత్రాలను చూపినాడు. కంద ద్వయ గర్భిత సరసిజ వృత్తం, ప్రగ్విణీ భుజంగ ప్రమాత వృత్తం నాగబంధం అనులోమ విలోమ కంధం అందులో కొన్ని ఒక్కొక్కచోట నిరోష్ఠ్య రచన చేస్తాడు.

సిద్ధవటం ప్రాంతములోని అయ్యలరాజు నారాయణామాత్యుని హంస వింశతి అనే కావ్యం తెలుగులో ఒక విశిష్ట స్థానం పొందింది. వ్యభిచారం చేసేవారు ఎన్ని బొంకులు, మాయలు, కాపట్యాలు ఉపయోగిస్తారో అతి వివరంగా వ్రాసి జనులు ఆ విధంగా ఉండరాదు అని బోధించడం ఈ కావ్య సారాంశం. "హేమ" అనే గృహిణి తన భర్త దేశాంతర యాత్రకు వెళ్లగా సుందరమైన పురుషుని పొందుకై వ్యభిచరింపపోగా ఆమె గృహద్వారముపై ఆమె భర్త చెక్కిన హంస ప్రతిమ మానవ భాషలో ఆమెను పతిత కాకుండా కాపాడడం కోసం ఒక్కొక్క రాత్రి ఒక్కొక్క కథ చెప్పడంతో తెల్లవారుతుంది. ఆ విధంగా 20 కథలను 20 రాత్రులు చెప్పేసరికి ఆమె భర్త ఇంటికి చేరడం జరుగుతుంది. ఆమె శీలము రక్షింపబడుతుంది. ఇందులో ఒక్కొక్క కథలో ఒక స్త్రీ పరపురుషుని సాంగత్యంలో ఉండగ హఠాత్తుగా ఆమె భర్త రావడము అతనిని ఏమార్చడానికి బొంకులు, కల్లలు, మాయలు, ప్రదర్శించి తప్పించుకొని తన భర్త మనసులో తాను శీలవతిని అని నమ్మేలాగే చేయడమే సారాంశము. హంస వింశతి కావ్య రచనలో కల్పనా శిల్పం భావ సౌకుమార్యం, నానాశాస్త్ర పరిజ్ఞానం, సంవాద చమత్కారం. వర్ణనాతీతం.

## 3. అయ్యలరాజు రామభద్రుడు

అయ్యలరాజు రామభద్రుడు ఒంటిమిట్ట కవులైన అయ్యరాజు వంశీకుడు. తిప్పయా మాత్యుని పౌత్రుడు. రాయల అష్టదిగ్గజాలలో వున్న కవిగా ప్రసిద్ధుడైనప్పటికీ ఈయన రచించిన రామాభ్యుదయము రాయల తర్వాతనే వెలువడింది. ఈ కావ్యం అళియరామరాజు మేనల్లుడు గొబ్బూరి నరసరాజుకు అంకితమీయబడింది. రచనా కాలం క్రీ.శ. 1540 - 60 మధ్య. ఈ కాలంలోనే గొబ్బూరి నరసరాజు కడప జిల్లా తొండూరు గ్రామంలోని ఆంజనేయస్వామికి భూదానం చేసిన శిలాశాసనం వుంది. ఈ కాలమందే రామరాజ భూషణుడనే భట్టుమూర్తి రచించిన వసు చరిత్ర కూడ వెలువడింది. ఇంచుమించు ఒకే కాలంలో వచ్చిన ఈ రెండు కావ్యాలు శ్లేషకు చమత్కృతికి ప్రసిద్ధంగా తెలుగు సాహిత్యంలో చోటుచేసుకున్నాయి. పరిశీలించగా 16వ శతాబ్ది ఉత్తరార్థంలో యిటువంటి రచనలు అనేకం వచ్చినట్లు తోస్తోంది. ద్వ్యర్థి కావ్యాలు కూడా యిందులో చేరతాయి.

రామభద్రుడు రాయలవారి కోరికపై వారి సకల కథాసారాన్ని సంస్కృతం నుండి తెనిగించినట్లు ఒక నానుడి వుంది. అయితే అది అలభ్యం. ఈయన తర్వాతి రచన రామాభ్యుదయం లోక ప్రసిద్ధమైంది. చమత్కార శ్లేష రచనలలో వసుచరిత్రకు దీటైందని కొందరు పేర్కొన్నారు. శబ్ద

చిత్రణలో అలంకారిక శైలిలో యెడనెడ వసుచరిత్రకు మించిన రచనగా కన్పించినా సర్వే సర్వత్ర కావ్యంలో అది చోటుచేసుకోలేదు.

పృధుల షడ్జ స్వరోద్ధత ఖిల్ల పల్ల
వాధరాగీతికా కర్ణ వాతిభీతి
పరవశాత్మ పడీర కోటర కుటీర
లీన ఫణియగునక్కాన కాననయ్యె (2 - 35)

ఈ పద్యంలోని షడ్జమ స్వరానికి పాములు పారిపోవడమన్నది యెట్లా అని రామరాజ భూషణుడు పందెం కాసి, నెమలిది షడ్జమ స్వరం గదా, ఆ స్వరం నెమలిదని పాములు పారిపోవడం సహజ లక్షణం అని రామభద్రుడు సమర్థించుకోగా, పందెంలో ఓడినాడట రామరాజభూషణుడు.

రామభద్రుడు అందరి ప్రబంధ కవులవలె పురాణేతిహాసాలలోని ఒక కథను గాక, సుప్రసిద్ధ రామాయణ కథనే కావ్య వస్తువుగా స్వీకరించి ఎనిమిది ఆశ్వాసాల ప్రబంధంగా మలిచాడు. ఇతర రామాయణ కవులెల్వరూ చేయని విధంగా స్వతంత్ర రచనగా, ప్రబంధ పక్కీలో వ్రాయడం యిందలి ప్రత్యేక లక్షణంగా కన్పిస్తుంది. కావున ఇందులో వాల్మీకి రామాయణ కథలో గల ఔచిత్యానికి చోటు లేకుండా స్వతంత్రించిన రచన సాగింది. కొన్నిచోట్ల పరిగ్రహణలు, కుదింపులు, చేర్పులు కన్పిస్తాయి.

రామాభ్యుదయ కావ్యం పురవర్ణనతో ప్రారంభమైనా పూర్వ సంప్రదాయ కావ్యాలవలె పరిపాలనా ప్రజాజీవన వ్యవస్థతో గాక ప్రబంధ మార్గంలోని వసంత వర్ణన విలాసోక్తులతో ప్రారంభమైంది.

అయోధ్యాపురంలోని వారకన్యల వర్ణించిన తీరు గమనించండి.

పొదుపొందం చురి సింహమధ్యలు, ధనుర్జా విభ్రమల్, మీన నే
త్రలు, కుంభస్తన పాళికక, మకర చిత్రశ్రీల సద్గండ భా
గలునై మించిన వారకన్యలు త్రిలోకఖ్యాత సౌభాగ్య రా
సులు దార్షైయతులాకృతిన్ మెఱయుటల్ చోద్యంబు గాదేమహిన్ (1-128)

సౌభాగ్య రాశులుగా వాటి పేర్లతో స్త్రీల అంగసౌష్ఠవం వర్ణించడం కవి చమత్కృతికి నిదర్శనం.

ధారాశుద్ధి బ్రసిద్ధిగాంచి ఘనశబ్దస్ఫూర్తి వర్తిల్లగా
దోరంబైన రసస్థితిన్ దవళ విద్యున్మాలికా లక్షణో
దారంబై కవిసేవ్యమౌ వనమయు రారూఢి బ్రాపించి, వ
ర్షారంభంబు ప్రబంధమట్ల ఖిలపద్యాక్రాంతమయ్యెన్ దాదిన్ భువిన్? (6-13)

వర్షాకాలం ప్రబంధంలా వుందని వర్ణించడం యిందలి ప్రత్యేకత. అంతేకాక కవిత్వానికి ధారాశుద్ధి శబ్ద స్ఫూర్తి అవసరమని చెప్పడం ముఖ్య వుద్దేశంగా తెలుస్తోంది.

వాల్మీకి రామాయణంలో లేని విధంగా ఋష్యశృంగుని దశరథ మహారాజే రాజ్యానికి ఆహ్వానించడం జరిగింది. అంతేకాక పుత్రుని మరణం తర్వాత కూడా దశరథుడు అడవులలో చరించినట్లు వ్రాయడం వింతయే అవుతుంది.

అయితే చాలచోట్ల రామభద్రుని కవితా చమత్కృతికి మనం అబ్బురపడక తప్పదు. వర్ణనలు సహజ సుందరంగా వుండి లోకజ్ఞతను విశదం చేసేటట్లుగా వుంటాయి. వసుతావిర్భావాన్ని వర్ణిస్తూ రైతుల కార్యకలాపాలు తీర్చిదిద్దునట్లు చెప్పడం వీరి సహజ దృష్టికి తార్కాణం.

భూరి కాంతార కేదారముల్ సమకట్టి
　　కోడె గాడ్పుల జంట కూడగట్టి
పిలుచ గాజాకు చెల్లులు పెల్లగిల దున్ని
　　తలిరాకు నీడల దావలించి
కలికాంకురంబుల మొలకనారులు నాటి
　　వెలిగజాదుల సొంపు కలుపు తిగిచి
కాపుగా సుకుమార కలకండి నియమించి
　　యాయాతరుల బ్రోది సేయనేర్చి

నమ్మిక వసంతుడను పేరి కమ్మకడు
నెలయ నెల్లెడ వలరాజు కలుసు దీర

నీరి! యామిని వచ్చె నాహో యటంచు

జగము తనియంగ బుష్పముం జరులుపండె (1-54)

రామభద్రుని పాండిత్య మతి గంభీరము. కొన్ని యెడల జటిలము. కవితా శిల్పము సౌందర్య బంధురము, సహజ శ్లేష యుక్తము.

పుత్రకామేష్టి తర్వాత పాయసాన్నము భుజించి గర్భముదాల్చిన కౌసల్యను వర్ణించిన తీరు చూడండి.

హరి మధ్య యనుట వరమం

ధర గామినులందు వర్ణనా మాత్రమగున్

బరమార్థము గౌసల్యాం

బురు హాక్షికి విష్ణు గర్భమున బూనుటచేన్ (2-86)

సర్వ సామాన్యంగా స్త్రీలు హరి మధ్యలే. అయితే కౌసల్య హరి గర్భమున నుండుటచే హరి మధ్యయైనదట.

కథా వస్తువు విస్తృత ప్రచారం గల రామాయణ మైనందున ప్రబంధ పద్ధతిలో సాగిన శైలిని అనేకులు అంగీకారానికి తీసుకొనక పోవడంవల్ల రామాభ్యుదయం ఆదరణ లేని దయింది. కవిత్వ పరంగా వున్నత లక్షణాలతో నొప్పిన ఈ కావ్యం ప్రబంధ యుగానికి ఒక ఉన్నత భూషణము. ముమ్మడి వరదాచార్య కటాక్ష వీక్షణలబ్ధుడు.

ఒంటిమిట్టలో వెలసిన అయ్యలరాజు వంశీకులలోని కవులలో మనం ముఖ్యంగా గమనించ వలసిన విషయ మొకటి వుంది. వారెవ్వరు ఒంటిమిట్టను ఏకశిలా నగరమని గాని అక్కడున్నది కోదండరామస్వామి అని గానీ పేర్కొనలేదు. వారి వారి గద్యాలలో "శ్రీ మదొంటిమిట్ట రఘువర ప్రసాద లబ్ధ" అని పేర్కొనడం వల్ల వీరందరు భాగవత రచన తర్వాతి కవులైనందున బమ్మెరపోతన ఒంటిమిట్ట వాడనడానికి వెనుకంజ వేయడానికి కారణమైనట్లుగా భావించవచ్చు. పోతన ఒంటిమిట్ట వాడు కాదనడానికి యిదొక ప్రబల నిదర్శనమైందని కూడా భావించవచ్చు.

### 4. బొడ్డుచర్ల తిమ్మన -వెంగనలు

కవీశ్వర దిగ్దంతి అని పేరున్న బొడ్డుచర్ల తిమ్మన శ్రీకృష్ణరాయల కాలములోని వాడు. కొప్పోలు కరణీకం చేస్తూ కవిత్వ ప్రతిభ వల్ల రాజాంతపురం చేరుకొని రాయల వారితో చదరంగం ఆడేవాడు. చదరంగంలో రాయల వారిని ఓడించి కొప్పోలు గ్రామాన్ని సర్వాగ్రహారంగా చేసుకొన్న వాడు. ఆ సందర్భంలో ఆయన

శత సంఖ్య లొక్కటైనను
సతతము శ్రీకృష్ణరాయ జగతీపతితో
చదరంగ మాడి గెలిచెను
ధృతి మంతుడు బొడ్డుచర్ల తిమ్మన భళిరే

అని చెప్పకొన్నాడు దీనికి శాసనం ఆధారం.

ఈయన రచించిన గ్రంథాలు బయటకు రాలేదు. అయితే పటుత్వంగల పద్యం చెప్పగల నేర్పుగలవాడుగా ఈ క్రింది పద్యం వల్ల తెలుస్తుంది.

## 2.2. ముడియం కవులు

### 1. నారన సూరకవి

కడప జిల్లా జమ్మలమడుగు సమీపానగల పెద్దముడియము ఐదవ శతాబ్దము నుండి చరిత్రలో ప్రముఖ స్థానమాక్రమించినది. పల్లవులు పరిపాలనా కాలమున ఆంధ్రదేశము మండలములుగ విభజింపబడినది. అందు హిరణ్య రాష్ట్రం ఇప్పటి కడప మండలమున ఆంధ్రుల చరిత్రము - సంస్కృతియను గ్రంథమును 1510 పుటము శ్రీఖండవల్లి లక్ష్మీరంజనము, శ్రీ ఖండవల్లి బాలేందు శేఖరము గారలు వ్రాసి యున్నారు.

ఐదవ శతాబ్దమున త్రిలోచన పల్లవుడు చాళుక్య మూల పురుషుడగు విజయాదిత్యుని ముదివేము (పెద్ద ముడియం) యుద్ధమున చంపెను. విజయాదిత్యుని భార్య గర్భవతియై యుండి పారిపోయి ముదివేమున విష్ణుభట్ట సోమయాజి గృహమున దాగెను. ఆ బ్రాహ్మణుడామె కాశ్రయ

మిచ్చెను. ఆమెకు జన్మించినవాడే విష్ణువర్ధన నామమును వహించి పల్లవుల నోడించి చాళుక్య రాజ్య స్థాపన మొనర్చెను. ఈ వృత్తాంతము చరిత్రాత్మకముగ నున్నది.

క్రీ.శ. 1551లో పెద్దముడియము గండికోట సీమలో నుండినట్లును తమ్ముళ్ళ వాండ్రు సోమేశ్వర దేవాలయమునకు వీరముష్టిపన్ను చెల్లించుచుండినట్లును దెలియు చున్నది. తరువాత సదాశివ రాయల కాలమున నాతని దండనాథుడొకడు పెద్దముడియము సోమేశ్వరస్వామికి పన్ను రాబట్టినట్లును దెలియుచున్నది. (ఆరవీటి వంశావలి 45వ పుట) పెద్ద ముడియమునకు ముదివేము అగ్రహారమనియు - ముడియము అగ్రహారమనియు నామాంతరములు గలవు.

ఈ పెద్దముడియమునసే సూరన కవి జన్మించినది. ఐదవ శతాబ్దము నుండి ఈ గ్రామమున బ్రాహ్మణులున్నట్లు దెలియుచున్నది. వేంకటరమణ కవియు ఈ ప్రదేశమునసే జన్మించినాడు.

సూరనకవి నియోగి బ్రాహ్మణుడు. కౌండిన్య గోత్రుడు. తండ్రి నారన. తల్లి అక్కమ. ఈ కవి రెండు కావ్యములను రచించెను. మొదటిది "వనమాలీ విలాసము" ఇందలి ఇతివృత్తము శ్రీకృష్ణుడు మిత్రవందను పరిణయ మాడుట. రెండవది ఉదయనోదయము "ఆంధ్ర కవుల చరిత్ర"లోవనమాలీ విలాసము కొండూరి యక్కదండునాథుని కంకిత మివ్వబడినదని వ్రాయబడినది. కాని యక్కదండనాథుని గూర్చిగాని నాతని కాలమును గూర్చిగాని చెప్పియుండలేదు. శిథిలీభూతమైన కావ్యమున కవతారిక లేదనియూ కృతిపతి మాత్రము దండనాథుడుగను, మంత్రిగనున్నట్లు దెలియు చున్నదని వ్రాయబడినది. అక్కప్పనాయుడను దండనాథుడు వేంకటపతి రాజుకాలమున నున్నట్లును, ఫిరంగులకు పన్ను కట్టుచున్నట్లును ఆరవీటి వంశావళి 161వ పుటలో నున్నది. ఆ శాసన కాలము 1558 యగుచున్నది.

వనమాలీ విలాసకృతిపతి యెల్లమాంబిక - యనియు భార్య ఐతాంబయనియు ఆశ్వాసాంత పద్యముల బట్టి దెలియు చున్నదని కవి తరంగిణీకారుడు యీ క్రింది పద్యమును నమోదు చేసినాడు.

ఎల్ల మాంబికా కుమార - హేమశైలధీర - నం
పుల్ల వైభవత్కు బేరమాన హార - విద్వదా
పల్లతావనత్కు రార - పల్లవాధరామనసో

హల్లకాస్త్రరూప కొండురక్క దండనాయకా

పై కావ్యమును గురించి కాల నిర్ణయము చేయుటకు వీలు లేదు.

"ఉదయనోదయము" ప్రతులు తంజావూరు సరస్వతీ మహలులోను, ఆంధ్ర సాహిత్య పరిషత్తునందును గలవట. ఈ కావ్య కృతిపతి ముడియము భాస్కరమంత్రి. ఇతడు లోకయామాత్యుని కుమారుడు. నందవరీకుడు. శ్రీవత్సగోత్రుడు. ఈ కావ్యమును రచించి సూరన యెవ్వరికిని యంకితమిచ్చినట్లు కనపడలేదు. తరువాత నాతని కుమారుడు నారన ముడియము భాస్కర మంత్రికి యంకిత మిచ్చినాడు. సూరన తనను గురించి చెప్పకొనుచు తనకు "గజరావు" బిరుదమున్న రాజులు తనకు స్నేహితులైనట్లే క్రింది పద్యమును దెల్పినాడు.

సీ॥ కొండిన్య గోత్ర విఖ్యాతుండ సరససమణి త్రిమణికి

వనిత యక్కాంబకు వరతనూజ గడంగి గూనాఖ్యునకు గూసనాహ్వాయునకు

గారాబుసయిదోడ నారాయణ పదార విందసంసేవనా

విమలమతినిగావ్యనిష్ణాతుండ గజరావు బిరుదాంకుడను రాచవారికి దగుహితుడ

తే॥ సృష్టివాచీఘురపుర్త

నాభీరాముడ బంధులోకానుభావ్య

మానవిభవుండ నయకళా మందిరుండ

సూరనాఖ్యుడ సత్యసందాభికుండ.

సూరన కవి కుమారుడు "నారనామాత్యుడు భాస్కరామాత్యునకు "ఉదయనోదయము" అంకితమిచ్చినట్లే క్రింది గద్యమున వివరించాడు.

గద్యము" అని ఈ ప్రకారంబున విద్యోదితాత్మ ప్రజ్ఞాధురంధరుండైన మా తండ్రి సూరన మంత్రి నిర్మించిన యుదయనోదయంబను మహాప్రబంధంబు తత్సూనుండగు నారనామాత్య శేఖరుండు పలకించి మేతత్కావ్య కన్యకుందగిన వరుండెవండు కలడో యని తలంచు సమయంబున

వ॥ లోకయ ప్రభుని భాస్కరామాత్యుండున్నతి పేరోల గంబు

నుండి నన్ను నారనామాత్య బిలిపించి బహుమాన

పుర స్సరంబుగ నర్ధాసనంబున గూర్చుండ నిడుకొని

యిట్లనియె.

క॥ నీ జనకుడు దయనోదయ

యోజం గావించె సురుచి రోక్తులనటే సం

యోజింపుము నా పేరిట

భూజన నుత నారనాతి పుణ్య విచారా!

ఈ ముడియము భాస్కరామాత్యుడు బయకార రామప్ప దండనాథుని యొద్ద సైనికోద్యోగి ఉదయనోదయమున నారన ముడియము భాస్కరామాత్యుని విధముగ ప్రశంసించి యున్నాడు.

వ॥ గర్ణాట సింహాసన సామ్రాజ్యలక్ష్మీసార్వభౌమ

కారుణ్యలబ్ద కొండవీటి ప్రముఖ నిఖిల దుర్గాది వత్సారామ బయకార రామప్రధాన నుత్రామ నర్వనర్వం నహోభారి భరణ సంధుక్షణ దక్షిణ దక్షిణ భుజాస్తంభుండును

సీ॥ పాలించె ప్రజలెల్ల బ్రస్తుతింపగ నబ్ధివేష్టితాశేష

పృథ్వీతలంబు

నిలిపె నిశ్చల మనో నీరజాసనమున పద్మలోచన

పాదపద్మ యుగళి

సదనముల్గావించె శక్తి ధాత్రేపాలికాహి సింహ

శార్దూల సహిత గుహలు

విడియించె సత్కీర్తి విమలేందు ముఖిసప్త జలధి

మున్వేష్ఠిత వలయ సీమ.

నతడు బయకార రామ దండాధినాథ

రాజ్యలక్ష్మీశుకి పద్మనాగరత్న

పంజిరాయణి పణి సార్వభౌమ దీర్ఘ

బాహుపీఠుండు లోకేంద్ర భాస్కరుండు

పైన బేర్కొన్న బయరాయప్పకు రామయ మంత్రియను నామాంతరం గలదు. ఇతడు అళియరామరాజు ప్రేరణమున "స్వరమేళా కళానిధి" యను సంగీత శాస్త్రమును రచించినాడు. ఈ గ్రంథమున గొన్ని చరిత్రాంశములు బొందుపరప బడినవి. రామరాయలు తన తమ్ములతో బారిపోయి గుత్తికోటను చేరునట్లు స్వరమేళ కళానిధి దెలుపుచున్నదని ఆరవీటి వంశావళిలో 5వ పుటలో వ్రాయబడినది. అదే గ్రంథమున 10వ పుటలో రామయ మంత్రి దేశద్రోహుల నోడించినట్లు తన పరాక్రమమును గురించి తన సంగీత శాస్త్రమున చెప్పకున్నాడు. స్వరమేళ కళానిధిలో రామాయామాత్యుడట్లు "అళియ రామరాజు రత్నకూటము" యను సంతి పురిని వర్ణించినాడు.

## 2. రామప్ప కవి

ఈ క్రింది వాక్యములు ఆరవీటి వంశావళి 39వ పుటలోనివి.

The following information has given us by his minister and favourite Ramayamatya Todarmalla in his Svaramala Kalanidhi probably refers to this time. He had a palace called "Ratnakuta" say he constructed by his minister - Ramayamatya and he was struck with admiration as it excelled even Vaijayantha the place of the Gods".

ఈ "స్వరమేళ కళానిధి" కావ్యకర్త వంశవృక్షము తిరుపతి దేవస్థానము వారి శాసన సంపుటములలో నున్నది. బయకారరామప్ప తండ్రి పెద్ద తిమ్మయ్య. ఈ పెద్దతిమ్మయ్య శాసనము కడప మండలమున చిన్న కొమర్లలో నొకటున్నది. అది 1533 సం॥ము నాటిది. ఈ బయకార రామప్ప శాసనములు చాలా కలవు. అందు రామప్ప మేనత్త చిన్నమ్మ శాసనములు గూడ గలవు. చిన్నమ్మ పెద్దతిమ్మయ్య చెల్లెలు క్రీ.శ. 1540లో చిన్నమ్మ వ్రాయించిన గుంటూరు మండలమందలి వంకాయలపాడు శాసనమున రామయామాత్యుడామెకు మేనల్లుడని దెల్పుచున్నది. పై శాసనముల బట్టి బయకార రామప్ప 1533-1560 ప్రాంతమున నున్నవాడని స్థిరీకరింపవచ్చును. ఆ కాలము వాడే ముడియము భాస్కరుడు. తన తండ్రి చనిపోయిన తర్వాత నారనయే యేడెనిమిది

సంవత్సరములతో భాస్కరుని కంకితమిచ్చి యుండనోపు. ఈ నూతన నివాసము గురించి కవితరంగిణిలో నీ క్రింది విధముగా వ్రాసియున్నారు.

కవి నివాస గ్రామమేదియో తెలియరాదు. ఇతడి గద్యమందు తాను 'ఇంద్రేశ్వర వరప్రసాద లబ్ధ కవితా సారుండ"నని వ్రాసికొని యున్నాడు. కడప మండలమున కడప తాలూకాలో ఐంతల పొట్టూరను గ్రామమున నిందేశ్వరాలయము గలదు. క్రీ.శ. 12వ శతాబ్దినాటి శాసనము నందు గలవు. కవి నివాసమిది యని నిశ్చయింప వచ్చును. ఇంద్రనాథ దేవాలయమొకటి గండికోట

**సీమలో నుండినది. ఇంద్రేశ్వరాలయము వంటిదే "ఇంద్రనాథాలయము" ఈ యింద్రనాథాలయమునకు మూడు గ్రామముల మాన్యమును మంగళివారి (మేలగాండ్రు)కి తిమ్మయ్య దేవుడిచ్చినట్లు గాన్పించుచున్నది.** (AD Page 51) **అప్పటికి పెద్దముడియములో గాని, దగ్గర పల్లెలో గానీ ఇంద్రనాథాలయముండి యుండును.**

ఇంద్రేశ్వరుడు సూరనకవి గారి యిలవేల్పుగా వచ్చును. ఇలవేల్పును బట్టి కవి నివాసమిది యనలేము.

తిరుపతి వెంకటేశ్వరుడు యిలవేల్పుగా నున్న వారందరు తిరుపతిలో నివసించు చున్నారా? ఇంద్రనాథాలయమే ఇంద్రేశ్వరాలయము గావచ్చును. అట్టయిన నా దేవాలయము గండికోట సీమలోనిదే యగును. కావున సూరన ముడియము నివాసి యని లెక్కింపవచ్చును. శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు ఆంధ్రుల కవుల చరిత్ర ప్రథమభాగము పీఠికలో సూరనగారి రెండు కావ్యముల నుండి ఈ క్రింది రెండు పద్యముల నుదహరించినారు.

ఉ॥ అతఁడి రాజమంచ నివహాంచలవీధులఁదేగు దెంచున
బ్జాతదళాక్షి బల్కె నటు చంద్రనిభానన దాదిపట్టివి
జ్ఞాత సమస్త భూరమణజాత గుణాన్వయ వేత్ర దండమున్
జేత దేమల్చి మోపుజన సింధురవం బిడ లించె వేడ్కలోన్

(వనమాలీ విలాసము)

చ॥ సరభ సలీల గేళిసిత సౌదములొక్కట నిర్గమించిచ

ల్లిరి నరనాథుమీదఁ బురలేమలు లాజలు దోయి లించి చెచ్చెర శరదంబు

వాహములు చించి బయల్పడు చంచలాలతల్

పరిమితవృ ష్టిబిందువులఁ బర్వతరాజము గప్ప నాకృతిన్.

## 3. వేంకట రమణ కవి

ముడియం కవులలో రెండవవాడు వేంకటరమణ కవి. ఇతడు నందవరీక నియోగి ఋజుశ్శాఖీయుడు. శ్రీవత్సస గోత్రుడు. తల్లి ఓబమ్మ, తండ్రి కసువ మంత్రి. ముడియము గ్రామమున నందవరీక బ్రాహ్మణులుండినట్లు నుదయనోదయమున వర్ణింపబడినారు. ఇతడు సంస్కృతమున 'రాధామాధవ'మను నాటకమును రచించినాడు. ఎందుచేతనో నీతని పేరు సంస్కృత కవుల చరిత్రమున కెక్కలేదు. ఈ గ్రంథము తాళపత్రములలోనే మటుమాయమైనదేమో కళాధర కవి కృతే జాంబవతే కళ్యాణే ద్విపద ప్రబందే అను ద్విపద కావ్యము ఆంధ్ర కౌముది లక్షణ గ్రంథమున నుదహరింప బడినది. ఇతడే కళాధర బిరుద కవి. ఇతని రెండవ కావ్యము కళాధరోపాఖ్యానము. ఇందలి యితివృత్తము శ్వేత ద్వీపమున శ్రీ మహావిష్ణు నేత్రమున నుదయించిన కళాధరుని చరిత్రము. ఈ కావ్యము దత్తాత్రేయుని కంకితమివ్వబడినది.

కం॥ చేసితి రాధా మాధవ

మా సంస్కృతధాటి నాట కాగమనంబున్

ద్యాసక్తి వంక నాంధ్రము

చేసెద నొక కావ్యమతి విచిత్ర కథాప్తిన్

కం॥ ఇది శ్రీ దత్తాత్రేయా

భ్యుదిత యథోచిత కళాధరో పాఖ్యానా

స్పద వేంకట రమణ కృతిన్

విదితం బఖిలంబు నొక్క విష్కంభమగున్

## కవి తన కావ్యోత్కృష్ట నీ క్రింది విధముగ చెప్పుకొన్నాడు.

మం॥ తెలియం గూడదిదేడ జోలియను బుద్ధిన్ మత్త బంధంబు పై
నలతం జెందిభ్రమ ప్రమాదముల నైనన్ వేసరంబోకుడీ
యలవొకన్నను నిట్లు పూంచునల దత్తాత్రేయ నారాయణుం
డిలమీవంటి మహానుభావులకు దానియర్థముం దెల్పెడిన్.

కం॥ తత్తా ధృశానసూయము
చిత్తా సారాత్మబాల్య చిన్మాయునకున్
విత్తా సంధ్యేయ నకున్
దత్తాత్రేయునకు సజ్జనాధ్యేయునకున్

కవి తన వంశావళిని గూర్చి ఈ క్రింది పద్యములలో చెప్పకొన్నాడు.

కం॥ పౌత్రుడ వేంకటపతి కిం
బుత్రుడగ స్వప్రదాస పురుషాగ్రణి కిం
బౌత్రుడ శ్రీవత్సాంకస
గోత్రుడ బుక్కాభికానుగుణ నూ త్రుండన్.

కం॥ తమ్మన కన్నన యనియెడు
తమ్ములు గల వేంకజేశు తల్లగు నారం
గమ్మకు సవ తై తగునో
బమ్మకు తనయుండ దిమ్మ నాగ్రభవుండన్

కం॥ సంకుచిత మోహమమతా

**హంకారుడ ముడియమగ్రహారాణ్వయుడన్**
**వేంకట రమణాంకుడ ని**
**ష్పంకిల నందవర వంశ పరిగణితుండన్**

గండికోట దుర్గాధ్యక్షులైన పెమ్మసానివారు బహుపరాక్రమ వంతులై సైన్యాధ్యక్షులై విజయనగర సామ్రాధీశుల మన్ననల నందినవారు.

"రాయవాచకము"లో బెమ్మసాని వారిని గురించి మిక్కుటముగా చెప్పబడినది. పెమ్మసాని రామలింగనాయకుడు శ్రీకృష్ణరాయల నుండి తాంబూలమంది తురుష్కులపై దాడి వెడలి వారి నోడించెనని చరిత్రలో గానబడుచున్నది. అప్పటి నుండి 1614 వరకు వారి ప్రాబల్యము తగ్గలేదు. 1614లో చంద్రగిరి దుర్గంలో జరిగిన తిరుగుబాటులో బెమ్మసాని దిమ్మనాయుడు పాల్గొనినట్లు చారిత్రాత్మక శాసనములలో చెప్పబడినది.

ఈ పెమ్మసాని తిమ్మానాయుడే ముడియం వేంకటరమణ కవిచే ప్రశంసింపబడినాడు.

కళాధరోపాఖ్యానములో ఈ క్రింది పద్యముల చూడుడు.

శా॥ ఆత్మీయ స్తుతి గర్హితంబనుచు వంశాఖ్యాయి కావర్గ నం
బాత్మన్ గోరుట లేదుగాని కృత రాజాస్థానులైనట్టి వా
రాత్మీయుల్ నరదేవ సంఘటిత దుర్గాదీశతా ధ్యక్షుల
తాత్మోక్తి ప్రతిభావరా కృతభుజంగాధ్యక్షులందె నొగిన్.

మ॥ అతిలోకాయత భోగభాగ్య మహిమాఢ్యంబైన సింహాసన

**త్రితయంబందు బ్రశస్త మౌనరపతి శ్రీరామ సింహాసనం**
**బతిధన్యాశ్రయనైకతాన మనమెచ్చొ పెమ్మసాన్య న్వయం**
**బతులంబై తగనుద్భవిల్లె మను, తిమ్మా ధీరుడన్ శాంతమున్**

పై పెమ్మసాని తిమ్మానాయుని కంకితము తన గావ్యము గాకపోయినను దన్ను తిమ్మానాయుడు ప్రేమించి మన్నించెనని చెప్పకొన్నాడు.

కం॥ ఇట్టట్టు గెంటని దయనే

పట్టుగ సన్మాన భోగభాగ్యము గలచే
పట్టితినని కంకణ ముం
గట్టుక రక్షింపబెంపు గాంచిన వాడన్

మ॥ ఇతి కర్తవ్యయథామతిం బొగడనౌ నీరీతు లెల్లన్ నర
స్తుతిగా నెన్నకుడీకవి ప్రవరులిచ్చో నిష్టదైవాంకిత
స్థితి కావ్యంబు లొనర్చినట్టి ముదముంజే కూర్ప బోషించు వా
డతడౌ టంగృతి హేతు పైనితడన్నూహా పోహా గీర్తించెదన్

కావ్యములన రాంకిత మొనర్చుట తగని పని యనియు తమ కాశ్రయమొసగు నరపతుల బ్రశంసించుటలో దప్పేమియు లేదని వేంకటరమణ కవి భావము.

## 2.3. తర్వాతి కాలపు కవులు

### 1. కవయిత్రి మొల్ల

పద్య గద్యాత్మకంగా రామాయణాన్ని రచించిన మొల్ల కవయిత్రులలో ప్రముఖంగా పేర్కొన దగింది. ఈమెను గురించిన ఖచ్చితమైన విశేషాలు అంతగా బైటపడలేదు. అయితే అవతారికలో "ఆతుకూరి కేసయ వంతనయ" అని చెప్పకొనడం పైగా ఆయన "శివభక్తిరతుడు" అని చెప్పడం ఆశ్వాసాంత గద్యలో "ఆతుకూరి కేసయసెట్టి గర్భ రత్నాకరరత్నం" అని చెప్పకొనడంవల్ల ఆమె కుమ్మర కులమునకు చెందిన సెట్టిగా అనుకొనడం జరిగింది. పూర్వకవి స్తుతి ప్రకారం మొల్ల శ్రీనాథుని, రంగనాథుని వరకు మాత్రమే నుతించవల్ల వారి కాలం తర్వాతిదిగా ఆమెను గుర్తించవచ్చు. కావున ఆమె 17వ శతాబ్దికి చెందిన కవయిత్రిగా చాలమంది నిర్ధారించారు.

ఇక స్వయంగా మొల్లయే "విఖ్యాత గోపవరపు శ్రీకంఠ మల్లేశు వరముచేత నెఱి కవిత్వంబు జెప్పగా నేర్చుదాన" అనడం ప్రసిద్ధి గాంచిన శ్రీకంఠమల్లేశుడు వెలసిన గోపవరం గ్రామం ఈమె వాస స్థలంగా వుండినదని భావించవచ్చు. ఈ గ్రామం కడప జిల్లా బద్వేలుకు సమీపంలో వున్న గోపవరమని అనుకోవడం జరుగుతోంది. అయితే నెల్లూరు జిల్లా రాపూరి తాలూకాలో ఒక గోపవరం వున్నట్లు అది మొల్ల నివాస స్థానమని కొందరు పేర్కొనడం జరుగుతోంది. ఆత్మకూరు సమీపంలో చింతలాతుకూరు అనే గ్రామంలో జన్మించడంవల్ల ఆమె యింటిపేరు ఆతుకూరి అయిందని, అది పుట్టిన వూరు కాగా గోపవరం మెట్టిన వూరుగా వుండవచ్చునని మొల్ల రామాయణం సమగ్ర పరిశీలన అనే సిద్ధాంత గ్రంథంలో డా॥ టి. నాగమణి గారు అభిప్రాయపడ్డారు. ఏది యేమైన ప్రాచీన కవుల జన్మస్థల విషయంలో సంకట పరిస్థితి యేర్పడడం విచారకరం. ప్రజల్ని మంచిమార్గంలో పెట్టాలనే లక్ష్యంతో వారు కావ్య రచనలు చేపట్టడం వల్ల స్వవిషయాల జోలికి పోయిన వారు కాదని మనం తెలుసు కోవాలి.

అంతేకాక సమకాలీనులైన కవులెవ్వరును వారి గ్రంథముల యందు మొల్లను గురించి ప్రస్తావించనందువల్ల ఆమె చరిత్ర తెలియక పోవడానికి కారణమైంది. ఏది యేమైన ఆమె 16, 17 శతాబ్దుల యందున్నట్లు తెలుస్తోంది. రామాయణ కావ్య నిర్మాణంలో మొల్లదొక ప్రత్యేక శైలిగా సాహితీవేత్తలు పేర్కొన్నారు. 24 వేల శ్లోకాలుగల వాల్మీకి రామాయణాన్ని కేవలం 900 పద్యాలలో సంగ్రహపరచిన మొల్ల పాండిత్యం హర్షణీయం. దేశీయ తెనుగుపై ఆమెకు మక్కువ ఎక్కువ అందుకే

కందువ మాటల సామెత
అందముగా గూర్చిచెప్పనది తెలుగునకున్
బొంద్లై రుచియై వీనుల
విందై కానుపించు విబుధుల మదికిన్

మొల్ల పోతన భాగవతము, రంగనాథుని రామాయణము, భాస్కర రామాయణము మొదలైన అనేక భక్తి గ్రంథాలను బాగా పరిశీలించినట్లుంది. పోతనను ఆదర్శంగా తీసుకొని ఆమె

చెప్పమని రామచంద్రుడు
చెప్పించిన పలుకుమీద జెప్పెదనే నె
ల్లప్పడు నిహపర సాధన
మిప్పణ్యచరిత్ర తప్ప లెంచకుడు కవుల్

ఇది పోతన్నగారి పలికెడిది భాగవతమట పద్యాన్ని గుర్తు తెస్తుంది.

భక్తి ప్రాధాన్యతగల రామాయణ కావ్య రచనలో చాల మంది కవులు మారిన కాలానికి సరిపడునట్లుగా కొత్త కల్పనలు చేసారు. ఈ విషయంలో మొల్లది కూడ అందెవేసిన చేయి. సీతాలక్ష్మణ సహితంగా వనభూములకేగే రాముని పడవపై నదిని దాటించే సందర్భములో గుహునిచేత మొల్ల పల్కించిన మాటలు సారస్వతీయుల హృదయపీఠాలపై చెఱగని ముద్రవేసాయి.

సుడిగొని రాము పాదములు సోకిన ధూళి వహించి రాయి యే
ర్పడ నొక కాంతయయ్యెనట; పన్నగ నీతని పాదరేణు వి
య్యెడ వడినోడసోక యిది యేమగునో యను సంశయాత్ముడై
కడిగె గుహుండు రాముపదకంజ యుగమ్ము భయమ్ము పెంపునన్

ఈ పద్యమొకటిచాలు మొల్ల ప్రతిభకు.

## 2. మట్లి అనంతరాజు

1585లో విజయనగర సామ్రాజ్యం పతనమై శ్రీరంగదేవరాయలు మరణించిన తర్వాత పెనుకొండ అల్లకల్లోలమైంది. అపుడు సామంతరాజులు కొందరు చంద్రగిరి పాలకుడైన వీరవెంకటపతి రాయలును పెనుకొండ భాగాన్ని పట్టం కట్టుకొని పరిపాలించవలసినదిగా కోరారు. అపుడు వీరవెంకటపతి రాయలు రాజధానిని పెనుకొండ మార్చుకొని పూర్వ వైభవాన్ని సంతరింప చేసుకొన డానికి సామంతరాజుల సహాయంతో చాలా వరకు సాధించినాడు. ఈ ప్రయత్నంలో వీర వెంకటపతి రాయలకు సహకరించిన సామంతులలో మట్లి వారు ముఖ్యులు.

మట్లివారు సూర్యవంశపు రాజులు. చోడ వంశ క్షత్రియ శాఖకు చెందినవారు. "మట్లి వారి చాటువుల" ఆధారంగా వీరి మూల పురుషుడైన కోనమరాజు కడప జిల్లా రాయచోటి సమీపంలోని మట్లి గ్రామంలో స్థిర నివాసం యేర్పరచుకున్నారు. అందువల్ల వారు 'మట్లి' రాజులుగా ప్రసిద్ధులైనారు.

మట్లి అనంతరాజు రాజకవి. వీరి తండ్రి ఎల్లరాజు. వీరి ఆస్థానములోని ఉప్పగొందేరిపురి వెంకటకవిని ఒకనాడు ఎల్లరాజు శాశ్వతంబగు ధర్మంబేదియని ప్రశ్నించగా ఆయన సప్త సంతానములలో కావ్యము శాశ్వతంబైనదని విశదపరిచినాడట. ఆ మాట ఆధారంగా అనంతరాజు 'కకుత్స్థ విజయా'న్ని రచించి తండ్రియైన ఎల్లరాజుకు అంకితమిచ్చినాడు.

మట్లి అనంతరాజు తన పాలనా కాలంలో సిద్ధవటంలోని సిద్ధవటేశ్వరస్వామి ఆలయ ప్రాకారంపై వ్రాయించిన శిలాశాసనం సీసమాలికలో వుంది. కొన్ని దశాబ్దాల క్రిందటి వరకు గ్రామాలలో చదువునేర్పే భట్రాజులు ఈ పద్యాన్ని పిల్లలకు నేర్పేవారు. అందులో కొన్ని పంక్తులు ఉదాహరణగా యిక్కడ పొందుపరచడం జరిగింది.

సీ॥ శాలివాహననామ శకవర్షములు వేయు
నేనూటయేబది యేడు చనిన
విశ్వావసువనంగ వెలయు వత్సరమున
సకల హిందూరాజ్య సార్వభౌమ

వీరవెంకట రాయ విభుడు చంద్రగిరీంద్ర

సీమ సామ్రాజ్యంబు చేయునపుడు

పై విధంగా శిలాశాసనంలో మట్లిరాజుల వంశావళిని వర్ణించినారు.

కకుత్స్థ విజయ గ్రంథ రచన నాటికి అనంతరాజు సిద్ధవటం సీమనేకాక ఎర్రగుంట్లకోట, నగరిపాడు చిట్వేలి అనంతరాజుపేట పొత్తపి మొదలైన మండలాలలో కూడా కోటలు కట్టినట్లుగా చెప్పబడింది. అక్కడ కొన్ని అవశేషాలు నేడు కనిపించవచ్చు. అంతేకాక అనంతరాజు ఆస్థానంలో కవి చౌడప్ప ఘంటనలు అనే కవులున్నట్లు తెలుస్తున్నది. కవి చౌడప్ప రచించిన చౌడప్ప శతకం ప్రసిద్ధమైంది. ఘంటన రచనలు యేవీ బైటపడలేదు.

కృత్యాది పద్యాలను బట్టి అనంతరాజు హైందవ మతావలంబి. ఆశ్వాసాంత గద్యలో "శ్రీమత్తిరుమల తోళ్లప్పాచార్య చరణ సరసీరుహ సేవా సమాలబ్ధ సామ్రాజ్య ధౌరేయుడనని గురువుని భక్తితో ప్రశంసించినాడు. తోళ్లప్పాచార్యులు మంత్రద్రష్టలు కూడానట.

కుకుత్స్థ విజయములో కథాంశము అల్పమైనప్పటికి వర్ణనలు యెక్కువగా చోటు చేసుకొన్నాయి. అందుక్కారణం అనంతరాజు అప్పటికే వసుచరిత్ర కళాపూర్ణోదయం లాంటి వర్ణనాత్మక ప్రబంధాలు చదివి వుండడమే కథ ప్రకారం బదరికాశ్రమంలో ఘోరతపస్సు చేస్తున్న ఇక్ష్వాకుని వ్రతభంగం చేయించడానికి ఇంద్రుడు చాలమంది అప్సరసలద్వారా ప్రయత్నించి తుదకు కర్పూర తిలకను పంపుతాడు. ఇక్ష్వాకు ఆమె వైపు కూడా కన్నెత్తడు. ఆమె వెనుదిరిగింది. అయితే ఎట్లైనా ఇక్ష్వాకు పొందు నభిలషించి ఆమె తపస్సు నాశ్రయించింది. ఇక్ష్వాకు నూరు మంది కొడుకుల గని సుకుమారుడనే వానితో రథముపై పోతూ నారదుల వారు ఎదురురాగా వారితో కూడా కలిసి పోతుండగా నారదుడు కర్పూర తిలక విషయం ముచ్చటిస్తాడు. అక్కడ నుండి కథ మలుపు తిరిగి ఇక్ష్వాకు కర్పూర తిలకను వివాహమాడడం తర్వాత సుకుమారుని కుమారుడైన కకుత్స్థుడు మృగ రూపాలలో వున్నా రాక్షసుల మట్టుబెట్టడం జరుగుతుంది.

అనంతరాజు "కవయతితిలేవి" అనే నానుడి ననుసరించి వర్ణనలకు ప్రాధాన్యత నిచ్చినందు

తన కావ్యంలో పాత్ర చిత్రీకరణలో భావి కథార్థ ధ్వనిత మయ్యేటట్లు రచించినాడు. నాటక శైలిని ప్రవేశపెట్టినా కవితా శిల్పానికి పెద్దపీట వేసాడు.

మచ్చుకు

"తలలివి యేమి మీ పరుగు తత్తరమేమి" యనంగ "సంతతా
దులు వృషభాది రూఢ నరుతో మనతోటకు వచ్చి మమ్ము ని
ట్లలజడి బెట్టిరన్న నతడవ్వని నేమఱినిద్రపో వగా
ఎలుకలు గొట్టినేమొ సిగలెక్కడి సుద్దులిసీ చనుండనన్ (5 - 17)

ఈయన చమత్కార కవికూడా, 34 మంది అప్సరస పేర్లను ఒక సీస పద్యంలో యిమిడించిన ఘనుడు (2 - 74)

ఆ.వె. ముంటబూవుదెచ్చి మొనసూపు నామని
కంట గానరాక కాము డేసె
నీడ తెల్లగాగ నెఱగాని వెన్నెల
జాడనల్ల బడగ జనియె గాడ్పు (3 - 109)

ఛందో విషయంలో అనంతరాజు దేశీయ చందస్సును యెక్కువగా వాడినాడని చెప్పడానికి వారు వ్రాసిన రగడలు సీసలు తార్కాణం. వృత్తాల్లో వీరు విశేషంగా వాడుకొన్నది ఉత్పలము. భిన్న చందస్సులో వ్రాసిన వృత్తాలు అరుదుగా వున్నాయి. ఒక పాదం శార్దూలం మిగతా పాదాలు మత్తేభాలే యిట్లాగా. అందువల్ల ప్రాస నియమం తప్పింది. భిన్నప్రాస వృత్తాలు వ్రాయడం ఆనాడు వాడుకలో వుండినదేమో.

ధీరుడు బొడ్డుచర్ల చిన తిమ్మన మంత్రి కుమారుడంబితా
కారుడు, సత్కళావిదుడు, కౌశిక గోత్రుడు పద్మనేత్ర సే
వారత బుద్ధినందవర వంశజు సత్కవి లోకనాథు డా
చార సమగ్ర వర్తనుడు దారవచోన్నతి నొప్పివాడొగిన్

హయగజా ధీశ ముఖ్య సింహాసనాది

రాజరాజ కిరీటాది రత్ననూత్న

కేసరీ సరాగాంఘ్రి పంకేరు హుండు

సరస విభుకృష్ణ రాయాంక నరవరుండు

ఆ తర్వాత ఈయన వంశంలోనే వెంగన్న అనే ఆయన కవిత్వం చెప్పేవాడని కైఫీయతులలో పేర్కొనబడింది.

మళ్లీ అనంతరాజు గారి హయాంలో కొప్పోలు వారికి లేబాక వారికి వచ్చిన కాలువ తగాదాల విషయంలో వెంగన్న రాజుగారికి పద్యరూపంలో విన్నవించి పరిష్కారం చేయించాడు.

శాసనంలోని పద్యంగా కైఫీయతులోని కెక్కిన పద్యాన్ని యథాతథంగా ఉదాహరించడం జరిగింది.

కొపో... తగ కృష్ణ రాయేంద్ర దత్తాగ్రహారంబు

నాశంబు .... నె నాగిరెడ్డి

యారాజ నరనాథ కృతమైన పెను గాల్వ

కూలదొబ్బుటకు నై కుంట గట్టి

మయ వామన మహోజ్జ్వల శాసనంబులు

తల్లిచంబులు చేసె నల్లడహహ

వినియు పరామర్శించి మా విన్నపంబు

చిత్తమున నుంబు పోషితాశ్రిత కలాప
మట్లి కులదీప మత్తురి వంశ హరద
నర్గళ ప్రతాప కుమారనంతభూప.

## 3. అయ్యలరాజు నారాయణామాత్యులు

ప్రబంధ యుగం అంతరించిన తర్వాత ఆంధ్రుల సాంఘిక చరిత్రకు సంబంధించి వెలువడిన ప్రబంధం 'హంసవింశతి'. దీని కర్త అయ్యలరాజు నారాయణామాత్యులు కడప జిల్లా ఒంటిమిట్ట వారు. అయ్యలరాజు వంశీకులలో అనేక మంది కవులున్నట్లు మనకు తెలుస్తోంది.

'హంస వింశతి' కావ్యంలో హంస హేమావతికి చెప్పిన ఇరవై రాత్రుల కథలు వున్నాయి. కథాపరంగా హేమావతి సౌందర్యవతి. భర్త దూరదేశం వెళ్ళాడు. ఆ దేశరాజు మన్మథ పీడితుడై హేమావతిని కోరాడు. ఆమె కూడ రాజు పొందుకు సిద్ధపడి బయలు దేరింది. అంతలో ఒక హంస ఆమెకు అడ్డుపడి అవాంఛిత శృంగారకేళిని అడ్డుకొనడానికి కథలను చెప్పింది. ఆ విధంగా ఇరవై రాత్రులు చెప్పిన కథల కూర్పు ఈ ప్రబంధం.

ఈ కథలలో ఆనాటి జనజీవన విశేషాలు అనేకం మనకందించారు కవి. అంతేకాక కులాలు వృత్తులు వృత్తి పరికరాలు గృహ పరికరాలు విద్యా విధానం మొదలైనవెన్నో యిందులో వర్ణింప బడ్డాయి.

కావ్య వస్తువు శృంగారపరంగానే సాగించినా నారాయణామాత్యులు యిందులో నీతి బోధనే చేశాడనిపిస్తుంది. అందుకు వారికిగల అనుభవ విజ్ఞానం, శాస్త్ర పరిచయం గూడా ఉపకరణా లయ్యాయి.

ఏతావాతా ఇది ఆనాటి సంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టిన ప్రబంధం.

ఆనాటి బ్రాహ్మణులు

క॥ ఆ పురవరమణిలో గుణ
దీపక నామమున భూమి దేవుండలరున్

జూపల్

వ్యాపారము చేత రెండవ విధాతయనన్

అక్కడ వణిజులు

గీ॥ సర్వరస వర్ణములు టంకసాల వ్రేయు

చావడి హమాదినుసు మేలు సరుకు గలిగి

నాల్గు దిక్కుల పేటల నగర జనుల

కలర నమ్ముచు ధనచిత్తుడచట వెలయు

విద్యా విధానంలో సరిగ చదువు నేర్చుకొనని విద్యార్థినిని అయ్యవారు శిక్షించు రీతి చూడండి.

గీ॥ అలుక చేనుండ బుగ్గలు నులిమి, తిట్టి

తొడలు వడిబెట్టు కోదండ మడర గట్టి

రెట్ట లెగబట్ట బట్టించు రేపు మాపు

గొట్టు బెట్టుగ సజ్జన కోల విరుగ. తృ.ఆ. - 141

నన్ను బింగేలు బెట్టించు వాడె అయ్య

వారు నిద్రింపగా జూచి చేరి యచటి

చరిత వ్రేక కొమ్ము వంచుక సిగను గట్టి

విడిచి నుడికితి నయగారు మిడిలి కూయ తృ.ఆ. 144

## 4. 1. అయ్యలరాజు అయ్యలాఖ్యులు
## 2. అయ్యలరాజు భాస్కరాఖ్యులు
## జంటకవులు

ఒంటిమిట్ట వాస్తవ్యులైన అయ్యలరాజు వంశంలో చాలా మంది కవులు వెలిసారు. తెలుగు సాహిత్యంలో శాశ్వతస్థానం సంపాదించుకొన్న కావ్యాలు వేయించారు.

వీరు రచించిన గ్రంథం రెట్టమత శాస్త్రము. దీనిని తొలుత కన్నడములో రెట్టడు అనే ఆయన రచించిన శాస్త్ర గ్రంథం దీనికి మూలము. ఇది లక్షణ శాస్త్ర గ్రంథము. కథ ప్రారంభములో వారు వచించినట్లు దీని క్రమణీయం బెట్టిదనిన "వర్షాది వెశినువులగు భూజాతఫల పుష్పమిక్షణములును గోప్రజార్చనా శకునంబులును దూత లక్షణంబును పక్షి శకునంబును, గర్భర్షు లక్షణంబును మేఘలక్షణంబును, విద్యుల్లక్షణంబును గ్రహ ఫలాది సంవత్సర ఫలాది లక్షణంబులును పద్యంబుల వర్ణింపబడినవి. ఆయా శాస్త్ర కారులకు వీటి ఉపయోగము గలదు.

ఇది శ్రీ పెదతిమ్మరాజు వేంకటక్షాపతి కంకిత మీయబడినది అను వంశీకంగా వీరు సిద్ధవటం చిట్వేలు సీమల పాలించిన ప్రభువులు. అశ్వాసాంత గద్యలో వారీవిధంగా చెప్పతొన్నారు. ఇది శ్రీ మదొంటిమిట్ట రఘువీరకృపాలబ్ధ సారసారస్వత ధుర్యాయులు రాజవంశ సంభవాయ్యరాఖ్య భాస్కరాఖ్య కవిద్వం ప్రణీతంబు రెట్టమత శాస్త్రము.

సులభ శైలిలో లక్షణ గ్రంథాన్ని ఆంధ్ర దేశానికందించిన ఈ జంట కవులు ధన్యులు.

ఉదాహరణలు

ఎండ ప్రబలుట యిలవ్రలుటయు సూర్య

వృష్టి గురియును బహుసస్యవితతుకెల్ల
జాలఫలయించు వేంకట క్ష్మాతలేంద్ర

సినరగుజాడు శనియు, నొకరాశినుండి వ
క్రించి రేని నృపులు కినుక లొదలి
యాహవమున్ నొత్తు రావులు వేగలు
చేటునొందు ననియి క్షతిపచంద్ర

పంచాంగ కర్తలకు రెట్టమత శాస్త్రమెంతో ఉపయోగకారి. నక్షత్ర యోగ రాశి గ్రహ గతి సంచారముల ననుసరించి కలుగు ఫలములీ గ్రంథమున వివరింపబడినవి. అట్లే సంవత్సర ఫలములు కూడా స్థూలముగా నిందు వివరింపబడినది.

పరివేషమును బండపాతీనట్లు

గర్జిల్లుటయు మతీఘనముగా నుఱుముట

మంచుగాలియు నుమ్మగించుటయును

సన్నపు వానయు, జలియునునివి పది

వివరింప వర్షధాతువులు మరియు

వీధికాతపము వాయు వహిమాంశు పరిధియు

మేఘ నిర్ఘోషంబు మెఱయుటయును

ననగ నివి పంచధాతువులండ్రు కొంద

అట్టి ధాతువు వెనగిన నధికముగను

పరగ వ్యయ వత్సరంబున బంట పండి

కొల్ల బోవును క్షామంబు గుదులు జ్వరము

నేల తిరిగిన యట్లుండు నెగడు భయము

లనియె రెట్టడు సకల విద్యావిదుండు.

## 5. వేమన - శ్రీ విరాట్‌పోతులూరి వీరబ్రమేంద్ర స్వాములు

శతక సాహిత్య లక్షణాలున్న పద్యాలను వ్రాసిన వారిలో వేమన మరువరాని కవి. తాను కవినని ఇతడు తలంచలేదు. ఇతని పద్యాలు వేలలో ఉన్నాయి. ఎందరో విమర్శకులు ఇతని గూర్చి పరిశోధించి ఎన్నో విషయాలను తెల్పియున్నారు. వానలో తడవని వారుగాని వేమన పద్యమురాని భాషా పాండిత్యము కన్నా భావమే ముఖ్యము. తనకు తటస్థపడిన సందర్భములో అప్పటికప్పడు పద్యమును చెప్పినవాడు. విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటమును వాడినాడు. దీనికి అనేక రకాల అర్థమును చెప్పు వారు ఉన్నారు. వేమన యోగాభ్యానము చేసినవాడు. తన పద్యములలో దుష్ట సంప్రదాయములను తిరస్కరించడం మూఢ విశ్వాసములను ఎత్తిచూపడం కుల వ్యవస్థలోని లోపములను చూపడం ఇతని పద్యములలో ప్రధానము తాను కవిగా గుర్తింపబడాలని ఇతడు ఈ

పద్యములను చెప్పలేదు. అతనికి లోకహితమే ప్రధానము. కందపద్యము, ఆటవెలది, తేటగీత, అను చందస్సులను మాత్రమే వాడినాడు. కొండ అద్దములో కొంచెముగా కన్పించినట్లు చిన్న చిన్న మాటలలో మూడు పంక్తులలో బ్రహ్మాండమైన భావాన్ని ఇముడ్చుట ఇతని శక్తి, సరళత, ధారాళత, తీవ్రత, హేళన, హాస్యము, నీతిబోధ, ఈ పద్యములలో ఉంటాయి. బ్రౌన్ గారు వేమన పద్యాలను ఆంగ్లములోనికి అనువదించారు. వేమనను ప్రజాకవి అని విమర్శకులు అంటారు. ఐక్యరాజ్య సమితిలో యునెస్కో వారు ప్రపంచంలోని గొప్ప కవులను కొందరిని ఎంపికచేసి వారి కవిత్వాన్ని ప్రపంచ భాషలన్నింటిలోనికి తెలియజెప్పడానికి ప్రయత్నం చేసినారు. ఆ భాగ్యమును పొందిన వేమన పద్యాలు -

1. పసుల వన్నెవేరు పాలేక వర్ణమౌ
పుష్పజాతి వేరు పూజ యొకటి
దర్శనములు వేరు దైవంబ దొక్కటే ॥ విశ్వ ॥

2. చదువులందు పాడి మొదవులందును స్త్రీల
పెదవులందు రాజ్య పదవులందు
ఆశలుడిగిన యట్టి యయ్యలు ముక్తులు ॥ విశ్వ ॥

వేమన వీరబ్రహ్మం కంటే వయస్సులో పెద్దవారు. ఇరువురూ సమకాలికులు. వీరబ్రహ్మం క్రీ.శ. 1608లో జన్మించారు. క్రీ.శ. 1693లో జీవసమాధి అయ్యారు. వేమన జనన సమాధుల గురించి స్పష్టమైన దాఖలాలు లేవు. 16వ శతాబ్దం చివరి సంవత్సరాల్లో జన్మించి వీరబ్రహ్మం సమాధి నిష్ఠకంటె ముందుగా ఈ లోకాన్ని వదలినట్లుంది. "కాళికాంబా సప్తశతి"లో వీరబ్రహ్మం 'వేమన్న మాయన్న' యని సంబోధించి వేమన పట్ల భ్రాతృత్వాన్ని ప్రకటించారు. కాగా వేమనపట్ల వీరబ్రహ్మానికీ, వీరబ్రహ్మం పట్ల వేమనకూ ఆదరాభిమానాలు మెండుగా ఉండేవి.

వేమన గూర్చి వీరబ్రహ్మం

ఆ. వె. ప్రకృతి నంతదీసి పట్టి ముల్లెగ గట్టి

పెట్టెలోన బెట్టు పెద్దలరుదు

వేమనందు పెద్ద వెదకి పట్టగలాడు

కాళికాంబ! హంస! కాళికాంబ!

అలాగే వీరబ్రహ్మాన్ని గురించి వేమన

శిల్పికన్న గురుడు సీమనెవ్వడు లేడు

శిల్పిచెప్పిన గురి సీమకెల్ల అన్నారు.

ఇక్కడ "శిల్పి" అంటే కాలజ్ఞానం చెప్పిన వీరబ్రహ్మం తప్ప మరొకరు కాదు. వీర కాళికాంబా పద్యములందును వీరబ్రహ్మం నాలుగు తావుల వేమన ప్రసక్తి చేశారు.

వీరబ్రహ్మం బాల్యంలో ఎక్కడ గడిపినా బనగానపల్లెలో పాతిక సంవత్సరాలు తదుపరి కాలమంతా కడప జిల్లాలోని కందిమల్లయ పల్లెలోను గడిపారు. ఇక వేమన 'రాయలసీమ' వాడన్నది బ్రౌన్ దొర నుండి పండిత పరిశోధకుల విశ్వాసం. బ్రౌన్ చెప్పినట్లు కడప జిల్లాలోని చిట్వేలి వారు అని చెప్పడానికి సందేహించనక్కర లేదు. ఈ విధంగా వేమన వీరబ్రహ్మము లిద్దరూ 'కడప జిల్లా వారు' అని చెప్పినా ప్రాంతీయాభిమానం అని అనుకోరాదు.

వేమన వీరబ్రహ్మేదులు సమాజంలో పేరుకుపోయిన మూఢాచార విశ్వాసాల్ని ఖండించారు. సామాన్యుల సామాజిక ఆర్థిక అభ్యున్నతి నాకాంక్షించారు. సాంఘిక అసమానతల్ని చీదరించు కొన్నారు. స్త్రీలను మన్నించాలనీ వారిపట్ల మర్యాద చూపాలని చాటి చెప్పారు. వృత్తిపనుల పట్ల గౌరవ భావంతో కష్టించి పనిచేయాలని ప్రజలకు బోధించారు. అమృత గుళికల వంటి నీతి పద్యాలను వందల సంఖ్యలో వల్లించారు. ఇరువురు విప్లవ వేదాంతులు - అడవుల్లో ఆకులు మేస్తూ ముక్కు మూసుకొని తపస్సు చేయక ప్రజల్లో కలగలసి పోయిన వైతాళిక యోగులు.

వేమనకు వర్ణవ్యవస్థ గిట్టదు.

కులము హెచ్చు తగ్గు కొదవలు పనిలేదు
నాను జాతమయ్యె సకల కులము
హెచ్చు తగ్గు మాట లెట్లెరుంగగ వచ్చు
విశ్వదాభిరామ! వినుర వేమ! అని ప్రశ్నించారు.

మాలవాని నేల మహిమీద నిందింప
ఒడల రక్త మాంస మొకటి కాదె
వానిలోన మెలగువాని కులంబేది?
అని వాదించారు.

వీరబ్రహ్మం కూడా కులవ్యవస్థ మీద గొడ్డలి పెట్టారు.

ఇలకు దిగెడు వేళ కుల మెవ్వరికి లేదు
మొదలు శూద్రుడుగను పుట్టు నందు
శ్రుతులు చదువు వెనక శూద్రుండె విప్రుడౌ
కాళికాంబ! హంస! కాళికాంబ! అన్నారు.

మాల మాదిగలకు మూలమ్ము హరియౌను
మాల మాదిగలకు శూలి మొదలు
హరియు హరుడు రెండు తెరగులై వచ్చిరి

అని ఉపపత్తి చూపారు. 'కులమెంచగా నేల గుణమె కారణము' అంటూ మాదిగ కులజులైన కక్కయ్య ముత్తెమ్మ దంపతులను శిష్యులుగా ఆదరించాడు.

మతాలపట్ల వేమన వీరబ్రహ్మాలు నిరసన వ్యక్తం చేశారు.

'దర్శనంబు లారు దైవంబు ఒక్కటె' అని వేమన అనగా

'ఆరు మతములు ఒక్కటౌను ఆకాశం ఎర్రనౌను' అని వీరబ్రహ్మం అంటూ

"మతము మత్తు గూర్చు మార్గము కారాదు
హితము గూర్చవలయు నెల్లరకును"

అని హితవు పలికారు - మహమ్మదీయ తెగకు చెందిన సిద్ధయ్యను శిష్యుడుగా స్వీకరించారు. తనంత వానిగా తీర్చిదిద్దారు.

ఆనాడు స్త్రీ భోగ్య వస్తువుగా చూడబడుతూ వుండేది. ఆమెకు వేదాధికారం లేదు. మామూలు చదువే చదవ నీయరు. బాల్య వివాహాలు జరిపించేవారు. భర్త చనిపోతే భార్యను చితిమంటల్లో నెట్టేవారు. స్వాతంత్ర్యమంటే ఏమిటో తెలియకుండా పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీ నలుగుతూ వుండేది. వేమన తల్లిని మొదట గుర్తించాలంటారు. తల్లి తర్వాతే దైవం అన్నారు.

తల్లి నెరుగువాడు దైవంబు నెరుగును
వెలయ భూమి తల్లి, విత్తనం బటు తండ్రి
పంటలరయ సుతులు పాడిపరము
ధర్మమె తన పాలి దైవంబు తలపోయ   అన్నాడు.

తండ్రి మాటలు విని తల్లిని తెగటార్చి
పరశురాము డేమి ఫలము గనియె అంటూ

మాతృద్రోహ ఫలితంగా "మలయాద్రి"లో ఉండడా అన్నారు.

ఇంకా వేమన గృహవ్యవహారాల్లో భార్య ఎలా నడచుకోవాలో చెప్పారు. వృత్తిగా సాగుతున్న వ్యభిచారాన్ని ఘాటైన మాటల్లో

ఇంటియాలు విడిచి ఇలజార కాంతల
వెంట తిరుగువాడు వెర్రివాడు
పంటచేను విడిచి పరిగయేరిన యట్లు - అంటూ నిందించారు.

ఇదే అంశాన్ని పురస్కరించుకొని వీరబ్రహ్మం

తల్లిదండ్రి గురుడు దైవమ్ము లందున
తల్లిపూజ ముఖ్య మెల్లరకును
సృష్టి కంతటికిని స్త్రీ ప్రధానము గదా
కాళికాంబ! హంస! కాళికాంబ! అన్నారు.

స్త్రీలకు వేదవిద్య లేదంటున్న జనాన్ని దృష్టిలో వుంచుకొని సున్నితమైన హాస్యంతో

వెలదులకును వేద విద్యాధికారంబు
లేదటంచు బ్రహ్మ లిఖిత మంచు
నోరు తెరచి మరచి నారు వాణిని నిన్ను
అని మందలించారు.

చదువుల తల్లి సరస్వతి ఆడుదే - అయినప్పుడు ఆడు వారికి చదు వెందు కంటారని ఆయన చురక

వీరబ్రహ్మం గోవిందమాంబను రజస్వలానంతర వివాహం చేసుకొన్నారు. ఆయన చెప్పిన గోవింద వాక్యాలు గోవిందమ్మ నుద్దేశిస్తూ చెప్పినవే. పెంచిన తల్లి వీరపాపమ్మకూ, బనగానపల్లె అచ్చమ్మకూ, ముత్తెమ్మకూ బ్రహ్మోపదేశం చేశారు.

సర్వ ప్రజలూ చదువుకోవాలని వేమన వీరబ్రహ్మ లిద్దరూ ఆశించారు.

వేమన

చదువు చదివెనేని సౌఖ్యంబు గలుగును
చదువు చదివెనేని సరసుడగును
చదువు మర్మమెరిగి చదివిన చదువురా

అంటే

వీరబ్రహ్మం

చదువుకొన్న ఫలము కుదురైన వినయమ్ము
వినయ ఫలము వేదవేది యగుట
వేదవేది ఫలము విశ్వమ్ము తానౌట

అంటూ చదువు ఫలము ఎలా వుంటుందో వింగడించారు.

విగ్రహారాధనను ఇరువురూ ఖండించారు.

తోలు కడపులోన దొడ్డవాడుండంగ
రాతిగుళ్ల కేల రాశి పోయు
రాళ్లు దేవులైన రాశులు మింగవా

అని వేమన అంటే

వీరబ్రహ్మం ఇలా అన్నారు.

నిగ్రహమ్ము లేని నిర్భాగ్యులెల్లరు
విగ్రహముల కెల్ల విందుచేసి
భోగ భాగ్యములను బొంద కాంక్షింతురు.

ఆర్థిక సాంఘిక అసమానతలమీద ఇరువురూ తమ కొరడా విసిరారు.

వేమన

కులము లేనివాడు కలిమిచే వెలయును
కలిమి లేని వాని కులము దిగును - అనీ

కులము గల్గువారు గోత్రము గలవారు

విద్యచేత విర్రవీగు వారు

పసిడి గల్గువాని బానిస కొడుకులు - అని అన్నారు.

ఇక వీరబ్రహ్మం తన కాలజ్ఞానంలోని గోవింద వాక్యాల్లో

అయిదు వేలమీద బహుధాన్య లోపల

అన్ని జాతము లొక్కటయ్యీనిమా - అనీ

శ్రీయుతుని మతము సమకూడి వచ్చిని

సత్యవాదులు కొందరుండేరయా - అనీ అన్నారు.

కల్ల గురువుల్ని ఇరువురూ దూషించారు.

వేమన

గురుతుజూపునట్టి గురువెవ్వడును లేడు

గురుతుగన్న శిష్యవరుడు లేడు

గురుడు శిష్యవరుడు కుందేటి కొమ్మురా - అన్నారు.

వేనవేలు శిష్య విత్తాపహారకుల్

కలరు గురులు భరత ఖండమందు

ఎంచలేరు శిష్య హృత్తాప హారకుల్ - అన్నారు.

స్వాముల వేషంలో మోసం చేసేవారూ, ఆశ్రయించిన వారిని గుల్ల చేసే కల్ల గురువులూ నాడు నేడు ఉన్నారు.

**కల్లు సారా వంటి మద్యపానీయం కూడదని చెప్పారిద్దరూ**

**వేమన**

కల్లు ద్రావువాడు కల్లు ముచ్చునుగాడు

కల్లలాడు వాడు కల్లు ముచ్చు

కల్లు ద్రావు కన్న కల్లలాడుట కీడు

ఇందులో కల్లలాడు వాని కంటె కల్లుద్రావు నాడు కాస్త నయం అన్నారు. కల్లు ద్రావుట కల్లలాడుట రెండు తప్పిదాలే కదా!

వీరబ్రహ్మం

కల్లు భంగు సారాయము తాగి

ఒళ్లు మరచి పడనేల నయా

అని తత్వంలో చెప్పారు.

వేమన వీరబ్రహ్మే లిరువురూ చెప్పిన నీతి బోధలు నిత్య స్మరణీయాలు.

తప్పలెన్నువారు తండోపతండంబు

లుర్విజనుల కెల్ల నుండుతప్ప

తప్పలెన్నువారు తమ తప్పలెరుగరు

విశ్వదాభిరామ! వినుర వేమ! - వేమన

వీరబ్రహ్మం

బావిలోని జలలు పైకి చిమ్మెడిరీతి

హెచ్చుగాను దాన మీయవలెను

ఇచ్చినొచ్చుకొన్న హేయంబు నరకంబు

కాళికాంబ! హంస! కాళికాంబ!

వేమన వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. వ్యవసాయం చేశారు. వృత్తుల పట్ల అభిమానం చూపారు. అలాగే వీరబ్రహ్మం విశ్వబ్రాహ్మణుడు. వృత్తి పనులపట్ల గాఢాభిమానం చూపారు.

కొయ్యపనీ కొలిమిపని చేసి జీవితం గడిపాడు. అనాటి పాలకులతో పరిచయమున్నా వారి నుండి కాసు వీసమైనా అర్థించలేదు. అలా అడిగి వుంటే కందిమల్లయ్యపల్లెలోని బ్రహ్మంగారి మఠం భోగ భాగ్యాలతో తులతూగుతూ వుండేది. వేమన సంసారంలోని విరాగిగా మారి దేశ సంచారం చేశారు. వీరబ్రహ్మం సంసారిగా రాజయోగిగా గడిపారు. వేమనకు శిష్యులు లేరు. వీరబ్రహ్మానికి శిష్యవర్గం ఉంది.

దేశ సంచారం చేస్తూ వేమన చెప్పిన పద్యాలకు అబ్బురపడ్డ ఆనాటి ప్రజలు ఆయన పద్యాలను జాగ్రత్త చేశారు. వీరబ్రహ్మం చెప్పిన కాలజ్ఞానం, కాళికాంబా పద్యాలు, గోవింద వాక్యాలు, ఇత్యాది రచనలు తాళపత్రాల్లో వున్నాయి. తత్వాలు మాత్రం జనం నోళ్ల నుంచి కాగితాల మీదికి వచ్చాయి. ఇరువురి సాహిత్యమూ మరెంతో కాలగర్భంలో దాగి వుంది.

ఈ మహనీయులిద్దరూ పదిహేడో శతాబ్దాన్ని ప్రభావితం చేశారు. రాయలసీమ మాత్రమే కాదు తెలుగు మాటాడే ప్రాంతమంతా జాగృతి పొందింది. వారు చెప్పిన మాట - వేసిన బాట ఈ నాటికి అనుసరణీయం.

వేమన 'యోగి'గా వీరబ్రహ్మం 'జగద్గురువు'గా ఎల్లప్పటికీ ఆరాధ్యులు.

## 6. కవి చౌడప్ప

విజయనగర సామ్రాజ్య పతనానంతరము మధుర తంజావూరులలో తెలుగు సాహిత్య పోషణ బాగా జరిగింది. ఆ కాలంలో కడప జిల్లా పాలెగాండ్ర అధీనంలో కొన్నిచోట్ల ప్రజలు బాధలనుభవించడం నవాబుల పాలన ప్రారంభం కావడంలో ప్రబంధాల మహా కావ్యాల రచన తగ్గిపోయింది. సమాజ స్థితిగతులు సాంఘిక జీవన విధానం గమనించిన కవులు శతక రచనకు పూనుకున్నారు. శతకమనగా నూరు లేక నూట యెనిమిది పద్యాల కూర్పు. మకుట ప్రధానమైంది. ఇందులో కథావస్తు వుండదు. ఏ పద్యాని కాపద్యం స్వతంత్ర భావాన్ని ప్రకటిస్తుంది. ఒక సాంఘిక అంశంగాని సమాజ మార్పును గురించిన అంశం గాని అందులో ప్రదానంగా చెప్పబడుతుంది. శతకంలోని పద్యాలు ముఖ్యంగా లోక నీతిని, లోపాలను యెత్తిచూపిస్తాయి. ప్రజల ప్రవర్తనను వెల్లడి చేస్తాయి. అవసరమగు చోట్ల పరిష్కార మార్గాన్ని సూచిస్తాయి. ప్రాచీన కాలం నుండి అనగా సంప్రదాయ కవిత్వం ప్రారంభమైన

దినాల నుండి శతక రచనలు వున్నప్పటికి అవి లోకానికంత బహిర్గతం కాలేదు. సుమతి శతకకారుని కాలం నుండి మాత్రమే ప్రజలలో వీటి ప్రచారం ప్రబలంగా సాగింది.

మట్లి అనంతరాజు ఆస్థానంలో చివరి దశలో కుందవరపు కవి చౌడప్ప విదూషకునిగా వుండేవాడు. ఈయన కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందినవాడు.

అప్పడప్పడే మార్పులకు లోనవుతున్న పాలనా విధానాలను, ప్రజల ప్రవర్తనా విధానాలను గమనించి తీవ్రంగా స్పందించినాడు చౌడప్ప. అందుకే తనకు తోచిన విధంగా, తన కళ్లకు కనిపించిన ప్రపంచాన్ని వున్నదున్నట్లుగా మార్పు కోరుతూ, శతకం రచించారు. శతక మకుటం "కవి చౌడప్పా".

నిజమైన దాన్ని చెప్పడానికి మొహమాట పడని అచ్చమైన కడప కవిగా చౌడప్ప ప్రజల మనోభావాలను అనగా గుణము, కామము, శృంగారము, ఆశ, ధనలోభము, కాంక్ష, స్త్రీ పురుష వ్యామోహము మొదలగు విషయాలను సూటిగా గుండెలు చీల్చుకొనిపోయే విధంగా పదునైన సరళమైన వ్యవహారిక పదాలతో చెప్పాడు.

అందుకే ఆయన "పది నీతులు, పది బూతులు పది శృంగారములు" కల్గు పద్యములు చదివిన వాడు సమాజంలో అధికుడుగా చలామణి అవుతాడని నిక్కచ్చిగా చెప్పాడు. చౌడప్ప కవిత్వంలో బూతు వుంటుందని చాలా మంది నిరసించారు.పద్యములు చిన్నవైనా అనంతమైన లోకరీతుల్ని బహిర్గతం చేసే పదునైన భావాలు గలవవి. తన కలం వాడిని గూర్చి యిట్లు అంటాడాయన.

శరనిధి మేరదప్పినను శంకరుడిచ్చు వరంబు దప్పినన్
సురగురు నీతి దప్పినను సూర్యుడు చంద్రుడు త్రోవదప్పినన్
పరుష తనాన రాఘవుని బాణముదప్పినన్ హాస్యగాండ్రలో
సరసుడు జాణ కుందవర చౌడుని పద్యము నీతి దప్పనే.

ఉదాహరణకు

ఇయ్యగ యిప్పించను గల
అయ్యలకేకాని మీస మందరి కేలా

రొయ్యకు లేదా బారెడు

కాకోదర కుందవరపు కవిచౌడప్పా.

పండుగ పండుగ యందురా

పండుగ దినమేది వయసు పడుచుల ప్రక్కన్

పండిన దినమే పండుగ

ఖండితముగ కుందవరపు కవి చౌడప్పా.

ఇట్లాంటి యెన్ని బూతుపదాల్లో నీతుల నిమిడించి చెప్పిన చౌడప్ప కడప కవి.

## 7. శ్రీధర తిరుపతయ్య

పూర్వ చారిత్రక యుగానికి చెందిన కొన్ని సమాధులు "పాలగిరి" గ్రామంలో కలవు. ఈ గ్రామంలో శ్రీధర తిరుపతయ్య రచించిన పాలగిరి భీమేశ్వరుని శతకంలోని ఒక పద్యం.

తే.గీ. బూడిదను పూసి, తలనొగిబోడిచేసి

గంగిరెద్దటు పూసల గంఠమునను

తాల్చువాడెటు ముక్తి పథంబు గనును

పాలగిరివాస, భీమేశ భక్తపోష.

## 8. చింతకుంట కోదండరామ కవి

ఈ కవి 17వ శతాబ్దివాడట. సునందా పరిణయము, ప్రతీప చరిత్రము వ్రాసినాడు. చింతకుంట ఇప్పటి మైదుకూరు మండలంలో ఉన్నది. ఇది ఇతని స్వస్థానం.

## 9. వల్లూరు నరసింహ కవి

నాగ్న చిత్తియ కర్త. ఎప్పటివాడో తెలియదు. గ్రంథము దొరకలేదు.

## 10. పొన్నతోట బొబిళ కవి

పొన్నతోట జమ్మలమడుగు తాలూకాలోనిది. బొబిళకవి సాలెవాడట. వామన పురాణం వ్రాసినాడు. మార్కండేయ పురాణం గూడ అంతకు ముందు వ్రాసినాడని తెలుస్తున్నది. కాని ఇది కాల ప్రవాహంలో కొట్టుకుపోయింది. వామన పురాణం గూడ చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో తాళపత్రాలతో నున్నదట. దీనికి కృతిభర్త జగదేవరాయలు. ఈయన 1540 ప్రాంతంలో పెనుగొండ దుర్గ రక్షకుడుగా నుండినట్లు తెలుస్తున్నది.

## 11. వేంకటరమణ కవి

పెద్ద ముడియంలోనే 16, 17వ శతాబ్దాలా నడుమ నుండిన మరోకవి పండితుడు. తల్లిదండ్రులు ఓబమ్మ, కసువసలు, సంస్కృతంలో రాధామాధవ నాటకం వ్రాసినాడట. అది లోకంలో లేదని తెలుస్తున్నది. "కళాధరోపాఖ్యానం" ఈయన ఆంధ్రకృతి మహా విష్ణువు కంట్లో కళాధరుడు పుట్టిన కథ దీన్లో ఉన్నది. దత్తాత్రేయుని కంకితమైంది కావ్యం.

ఇందుండి ఒక పద్యం.

అనుపొష్పర్మణి కార్ముకంబు నఁదటి
జ్యావల్లి సంధించి, గ
ర్జనచే టాంకృతి సల్పి, ఘోర శరధా
రా పంక్తించేఁ గ్రమ్మి, ప
మ్మినబీతిన్ బరరాజ హంసములు గం
పింపన్ విజృంభించునా
ఘనుపై దైవత పుష్ప వర్షముల సం
గారాలె వర్షాశ్మముల్

అను పద్యము చక్కని భావనా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది.

## 12. కమలాపురం కృష్ణయ్య

కమలాపురం వాసి కృష్ణయ్య "పార్వతీ పరిణయం" వ్రాసినాడు. ములకనాటి వైదికుడు. భరద్వాజస గోత్రజుడు. చెంచయ్య తండ్రి ఏ కాలం వాడో? ఆ వాక్యం నుండి ఒక పద్యం.

ఆపురి గాంచి నిర్జరు ల
హర్నిశమున్ మదిలో నన్నె న్నుచున్
గాపురమున్న నాకమున
కంటెను మేలని చూచు వేడుకన్
దాపున జేరిరో యనఁగఁ
దత్పురిసౌధ సమీపవర్తులై
గోపవిభుండులోనుగను
గొల్చిన రీతిగ నుందురా స్థలిన్.

## 13. శ్రీధరమల్లె వెంకట్రామయ్య

ఈ కవి అంబాలపుర గ్రామ వాసి. ఈ గ్రామం సిద్ధవటం తాలూకా "జ్యోతి"కి సమీపానున్నది. ఈయన బడగల్నాటి కర్ణడి, ఈతని తండ్రి అయ్యలార్యుడు. "బ్రహ్మోత్తరఖండా"నికి కర్త. ఆ గ్రామంలోని పార్థివేశ్వర స్వామికి అప్పనం చేసినాడు. 19వ శతాబ్దారంభంలోని వాడు. ఒక పద్యం అందుండి.

"రణమాద్యన్మణి దీప్యమాన కనక
గ్రైవేయ కోటీర కం
కణ హారాంగద నూపురాదుల నలం
కారంబుఁ గావించినన్
క్షణ మాత్రంబునఁ బాయఁదోచి కడువే
డ్కశ్మీర రుద్రాక్ష భూ
షణ ముల్దాల్తురు వారలిర్వురు మహా
త్సాహంబు దీపింపగన్ "

## 14. చితారు గంగాధర కవి

భల్లాణ చరిత్రకర్త. వీరశైవుడు, సిరియాళు చరిత్ర గూడ ద్విపదగ వ్రాసినాడు. ఈ గ్రంథం గూడ ద్విపద కావ్యమే. రాయచోటివాడు. వీరభద్రస్వామి కృతికర్త.

పరమశివుడు మిండజంగమై వచ్చి భల్లాణ మహారాజును పరీక్షించిన గాథ యిది. ఆజంగం కోరగా ఆయన పడక కుపయోగపడే దానికి పురుషుని గూడని భోగంసాని దొరక లేదు. అప్పుడాయన భార్యయే అందుకు పూను కొంటుంది. జంగం ఆ దంపతుల భక్తికి మెచ్చి వారికి సాక్షాత్కారమిచ్చినాయుఖ్యాన్నిస్తాడు. కవనం సరళంగా ఉంటుంది. వర్ణనలు మనోహరంగా ఉంటాయి.

## 15. కొమ్మద్ది వెంకట సుబ్బయ్య

కమలాపురం తాలూకా కొమ్మద్దివాడు. 19వ శతాబ్దంలో ఉండేవాడట. ఈయన వ్రాసిన గ్రంథం "సూక్ష్మతను విద్యావిలాసము".

## 16. కొల్లిపాటి గురవయ్య

ప్రొద్దుటూరు మండలం కొల్లిపాడు గ్రామం విశ్వబ్రాహ్మణుడట. "సుద్యుమ్నరాజ చరిత్ర"కు కర్త. 19వ శతాబ్ది చివర వాడట.

## 17. ధరణి వెంకట రామయ్య

1853 ప్రాంతంలో పుల్లంపేటలో ఉండినాడట. "కిరాతార్జునియం" వ్రాసినాడట.

## 18. బెడుదూరు రామాచార్యులు

సుప్రసిద్ధ నాటక కర్త. ఈయన సౌగంధికా ప్రసూన హరణము, హరిశ్చంద్ర మొదలగు నాటకాలు వ్రాసినాడు. పద్య కావ్యాలు కూడా వ్రాసినట్లు తెలియుచున్నది. 19వ శతాబ్దం చివరి వాడు. జమ్మలమడుగు సమీపాన బెడుదూరు గ్రామవాసి.

## 19. నక్కలపాటి సంజీవప్ప

8వ శతాబ్దపు కవి. కడపపురంలో ఉండినాడు. "స్వయంప్రభా చరిత్ర" వ్రాసినాడు.

## 20. కామనూరు కృష్ణయ్య

ఈ కవి "యిందుమతీ పరిణయము" వ్రాసినాడు. 18వ శతాబ్దం ఆరంభంలో ఉండేవాడు. ప్రొద్దుటూరు మండలంలోని కామనూరు ఇతని నివాస స్థానము.

## 21. సి.పి. బ్రౌన్

తెలుగు భాషా సాహిత్యాలు ఆలనా పాలనా లేక నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన కాలంలో కారణజన్ముడుగా అవతరించి, మినుకు, మినుకు మంటున్న ఆంధ్ర సాహిత్య దీపాన్ని స్నేహసిక్తం చేసి ప్రజ్వలింపజేసిన సాహిత్య సముద్ధారకుడు సి.పి. బ్రౌన్.

1817 నుండి మూడేళ్లపాటు మద్రాసులో ఉద్యోగ శిక్షణ పొందిన బ్రౌన్ 1820 ఆగష్టు 19, 20 తేదీల ప్రాంతంలో కడప కలెక్టర్ హన్‌బరికి రెండవ సహాయకుడుగ వచ్చారు.

1820 ఆగష్టు నుండి రెండేళ్లపాటు కడపలో పనిచేసిన తర్వాత 1822 మంచిలీపట్నంల జిల్లా కోర్టు రిజిస్ట్రార్‌గా, రాజమండ్రిలో హెడ్ అసిస్టెంట్ టు ది కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్‌గా పనిచేశాడు. తిరిగి 1826 జనవరి 10వ తేదీన కడపకు వచ్చి జిల్లా కోర్టు రిజిస్ట్రార్‌గా చేరి 1829 ఫిబ్రవరి దాక అసిస్టెంట్ జడ్జి, జాయింట్ క్రిమినల్ జడ్జిగా పనిచేశాడు. అప్పుడు కడపలో బంగళా మరియు తోట కొన్నాడు. పదేళ్లకు పైగా వాటిని తన స్వాధీనంలో వుంచుకొన్నాడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి యిచ్చిన లెక్కల మేరకు బ్రౌన్, బంగళా మరియు 15 ఎకరాల తోటను రు. 3500లకు కొన్నాడు. బంగళాలో కొంత భాగాన్ని అద్దెకు ఇచ్చి తక్కిన భాగాన్ని పండిత మండలి నివాసం కొరకు ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుండి తెప్పించిన తాళపత్ర గ్రంథాలను పరిష్కరించడానికి శుద్ధప్రతుల తయారీకి వారిని నియమించుకొన్నాడు. వారి జీత బత్తెములన్నింటిని తన సొంత పైకంతోనే భరించేవాడు.

తెలుగు సాహిత్య సముద్ధరణ మహాయజ్ఞం జరిగిన ఆ బంగళాను గురించి, బ్రౌన్ తన ఆత్మకథలో ఇలా వ్రాసుకొన్నాడు......

and I saved no money. I needed there were always from ten to twenty Brahmans and such as in my pay employed in transcribing native authors in preparing correct editions in framing indexes and commentaries. Thus there were three separate sets of Brahmans engaged under my roof which people called "Brown College".

తాటాకుల్లో శిథిలమైపోతూ కొస ఊపిరితో కొటకలాడు తుండిన తెలుగు కావ్యాలను కాలగర్భంలో కలిసిపోకుండా పునరుద్ధరించిన మహనీయుడు బ్రౌన్. ఈ తెలుగు సాహిత్య పునరుత్థాన కార్యంలో బ్రౌన్ దొరకు సన్నిహితంగా కృషిచేసిన వారిలో అయోధ్యాపురం కృష్ణారెడ్డి, ధర్మపురం సుబ్బన్న, రావిపాటి గురుమూర్తిశాస్త్రి, వఠ్యం అద్వైత పరబ్రహ్మ శాస్త్రి, గరిమెళ్ళ వెంకయ్య, జూలూరి అప్పయ్య, ములుపాక బుచ్చయ్య శాస్త్రి మున్నగువారు సాహిత్య మహోధ్వరంలో పండితులు ఏరీతిగా బ్రౌన్‌కు సహకరించారో ఆ విధంగా బ్రౌన్‌కు అత్యంత ప్రీతిపాత్రుడుగా, సేవ్య సేవక సంబంధాలకు అతీతమైన ఉదాత్త చిత్తంతో బ్రౌన్‌ను కొలిచిన నిజాయితీపరుడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి, కడపలో బ్రౌన్ బంగళాలో నెలకొల్పబడిన గ్రంథాలయానికి ఆదర్శ గ్రంథ పాలకుడుగ వ్యవహరించిన కృష్ణారెడ్డిని బ్రౌన్ "In their plans the zealous writer of this letter was a most noble and excellent assistant" అని కొనియాడాడు.

1824లో మొదటి సారి బ్రౌన్ వేమన పేరు విన్నాడు. వెంటనే వివిధ ప్రాంతాల నుండి 15 విభిన్న వ్రాత ప్రతులను తెప్పించుకొన్నాడు. దాదాపు 3 వేల పద్యాలను సేకరించి వాటిలో 693 పద్యాలను నాలుగు భాగాలుగ విభజించి ఇంగ్లీషులో అనువదించి 1829లో స్వయంగా ముద్రించాడు. నాలుగవ సంపుటం లోనివి అశ్లీలంగా వున్నందున వాటిని ప్రచురించలేదని, డా॥ ఆరుద్ర గారు వ్రాశారు. ఈ విధంగా తెలుగు సాహిత్య కీర్తిని వేమన కీర్తితో పాటు విదేశాలకు విస్తరింపజేసిన మహాపురుషుడు సి.పి. బ్రౌన్.

తెలుగు తాళపత్ర గ్రంథాలను సేకరించి వాటిని కాగితాలపై కెక్కించి శుద్ధ ప్రతులను తయారు చేయించి, వ్యాఖ్యానాలు పీఠికలు వ్రాయించి అచ్చుకు సిద్ధపరచటం. కడపలో బ్రౌన్ సాగించిన నిత్యవ్యవహారం తెలుగు ప్రబంధ మండలిలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన వసుచరిత్రను పునరుద్ధరించి 1829-30లో ములుపాక బుచ్చయ్య శాస్త్రి (కడప జిల్లా నందలూరు వాడు) చేత ప్రతిపదార్థ వ్యాఖ్య

వ్రాయించాడు. వసుచరిత్ర వ్యాఖ్యానానికి పీఠికా ప్రాయంగా బ్రౌన్‌ను ప్రశంసిస్తూ బుచ్చయ్య శాస్త్రి పదిహేను పద్యాలు వ్రాశాడు.

అనాడు రాజరాజ నరేంద్రుడు నన్నయను పిలిచి తెలుగు భారతం వ్రాయమని కోరినట్లుగా "సకల లక్షణా శాస్త్ర చక్రవర్తి శబ్దశాసన సూత్ర సహిత వృత్తి లక్ష్య లక్షణ గురులఘు వర్ణ గణ వార్తికా వృత్తి విద్వన్మతా నువర్తి" అయిన బ్రౌన్ తనను వసుచరిత్ర విషయం చూడమన్నాడని చెప్పకొన్నాడు బుచ్చయ్యశాస్త్రి. ఆయన వ్రాసిన అంకిత పద్యాలలో అత్యంత ప్రచలితమైన పద్యమిది.

క॥ నూర్గ్లారు లెక్కసేయక
పేర్గందిన విబుధ జనుల బిలిపించుచువే
మార్గ్లఘమిచ్చు వితరణి
చార్లెసు పిలిప్పబ్రౌను సాహెబు కరుణన్.

అంకిత పద్యాల్లోని కవిత్వకై వారాలకు బ్రౌన్ ఉబ్బిపోలేదు. సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా జూలూరు అప్పయ్య శాస్త్రి చేత మరో వ్యాఖ్యానాన్ని (1832-34) వ్రాయించి దానినే ముద్రింప చేశాడు.

బ్రౌన్ గుణ పక్షపాతి, వ్యావహారిక భాషావాదులలో అగ్రగణ్యుడు.

1825లో తెలుగు భారతాన్ని చదువ నారంభించానని బ్రౌన్ తన స్వీయ చరిత్రలో వ్రాసుకొన్నాడు. గ్రంథ పాఠాలను పూరించుకొంటూ పాఠాంతరాలను గుర్తిస్తూ ఆశ్వాస విభజన గావించుకుంటూ, పద్య సంఖ్య కూర్చుకుంటూ మధ్యమధ్యలో కథకు అనుగుణంగా ఉపశీర్షికలు ఇచ్చుకొంటూ శుద్ధప్రతిని రూపొందిస్తూ వచ్చాడు. ఇట్లు ఒక్కొక్క దశను దాటుకొంటూ 18 పర్వాలకు శుద్ధ ప్రతుల తయారీకి 2714 రూపాయలు ఖర్చు చేశాడు. అప్పట్లో బ్రౌన్ నెల జీతం అన్ని అలవెన్సులతోకలిపి 500 రూపాయలు మించదు.

కడపలో వున్నప్పడే (1824-25) ధరణి దేవుల రామన్న వ్రాసిన దశావతార చరిత్రలోని అహల్యా కథా భాగాన్ని మాత్రం విడిగా వ్రాయించి, అహల్యా సంక్రందనం అను పేరు పెట్టుకొన్నాడు. దానిలోని పద్యాలను ఇంగ్లీష్ లోనికి అనువదించాడు. శృంగార రసప్రియుడైన బ్రౌన్ మదికి సింగన

వ్రాసిన పద్మపురాణంలోని అహల్య కథను సముఖం వెంకట కృష్ణప్పనాయుడు రచించిన అహల్యా సంక్రందనాన్ని కూడా సేకరించాడు.

"జీవద్భాషను బోధించేవి పుస్తకాలు కావు నిత్యము ప్రజా వ్యవహారంలో ఉండే భాషే దానిని బోధిస్తుంది. న్యాయస్థానాలలో నేడు పండితుని మొదలు పామరుని వరకు సమస్తమైన వారితో మాట్లాడవలసి వచ్చేది. ముద్దాయి, సాక్షి ఖైది, స్వదేశీయ న్యాయాధికారి, చదువురాని నౌకరు వీరందరూ నాకు ఒక విధంగా "ఉపాధ్యాయులే" అంటారు సి.పి. బ్రౌన్. తన విద్యార్జనా పథాన్ని నిర్దేశిస్తూ (బ్రౌన్ స్వీయ చరిత్ర - తెనుగు సేత నిడదవోలు వేంకటరావు - భారతి మే 1963 - పుట 80)

ప్రజల నాలుకపై నడయాడే పలుకుబళ్లను సామెతలను చాటువులను, కోకొల్లలుగా సేకరించాడు. 8 కథా కావ్యాలను 41 ద్విపద కావ్యాలను సముద్ధరించాడు. 84 శతకాలను సేకరించాడు. వీటిలో పది శతకాలను ముద్రించాడు.

సాంఘిక చరిత్ర నిర్మాణానికి, సాహిత్య చరిత్ర రచనకు దేశచరిత్ర నిరూపణకు, భాషా పరిణామ పరిశీలనకు, బ్రౌన్ లేఖలు మూలాధారములు. సత్యమును గుర్తించి వాని సంపుటములుగ కూర్చి భద్రపరచిన ఆద్యుడు బ్రౌన్ (బ్రౌన్ - తెనుగు కావ్య సముద్ధరణము - డా॥ ఆర్ పద్మావతి)

ఇంగ్లీష్‌లో తెలుగు వ్యాకరణం వ్రాసిన వారిలో బ్రౌన్ చాలా ముఖ్యమైనవాడు. ఆంధ్ర సంస్కృతాల జన్యజనక సిద్ధాంతాన్ని బ్రౌన్ అంగీకరించలేదు. నిఘంటు నిర్మాతగా బ్రౌన్‌కు అజరామరమైన పేరు వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు 5 నిఘంటువులను కూర్చాడు. పండిత పామర రంజకములైన బ్రౌన్ నిఘంటువులు ఈనాటికి విశిష్టములుగా వున్నాయి.

ఇంచుమించు సమస్త భారతీయ భాషలతో పరిచయమున్నవాడు బ్రౌన్. ఆయన ఎన్నో లఘు రచనలు చేశాడు. మంత్రశాస్త్రం, తంత్రశాస్త్రం, శిల్పశాస్త్రం, ఖగోళ శాస్త్రం, జ్యోతిష శాస్త్రం మున్నగు వాటిని గురించి ఎన్నో వ్యాసాలు వ్రాశాడు. ఛందోలంకార గ్రంథాలు వ్రాశాడు.

సంస్కృతంలో సౌందర్యలహరికి వ్యాఖ్యానం వ్రాశాడు. ఆయన రచించిన తెలుగు వాచకాలు అప్పట్లో విశేష ప్రచారంలో వుండేవి.

భాషా శాస్త్రంలో కూడా బ్రౌన్ చేసిన కృషి తక్కువగా అంచనా వేయరానిదని అతని కడప జాబులు తెలుపుతున్నాయి.

గచ్చు గుంతలు, పలుగురాళ్ళు, కరడు, గాబుము (కడప మాండలికములో గాదము) మున్నగు పదాల గురించి ఎంతగానో ఆలోచించాడు. కడప జిల్లా బద్వేలు తాలూకాలోని పలుగురాళ్ళపల్లె గ్రామాన్ని స్వయంగా చూచి గ్రామనామ అర్థ నిర్మాణం చేసుకొన్నాడు.

కడపలోని బ్రౌన్ కాలేజిని గురించి బంగోరె ఈ బంగళాలో ఒక మూల గదిలో చిన్న సాహిత్య కర్మాగారంలా ఒకటి పనిచేస్తూ పండితులు తాళపత్ర ప్రతులు ముందరేసుకొని శుద్ధప్రతులు తయారు చేస్తూ వ్యాఖ్యానాలు కూరుస్తుండేవారు. నిలువనీడ లేకుండా పోయిన తెలుగు కావ్య సరస్వతిని ఆహ్వానించి తన బంగళాలో ఒక సాహిత్య పర్ణశాల ఏర్పరచి ఆ వాగ్దేవి నిండు ముత్తయిదువు లాగా నడయాడేలా చేయగలిగాడు బ్రౌన్ అన్నారు "తమరు సుకృతంగా పాఠశాల బెట్టి అనేక మందికి ఆంధ్ర గీర్వాణ కావ్యనాటకాలంకారాది గ్రంథములు అభ్యసింప చేస్తున్నారు. సరస్వతికి ప్రస్తుత ముందు తమరు పాకరే నివాస స్థానముగా కనబడుతున్నారు. కనుక ఎక్కడెక్కడ ఏఏ విద్యలు దాచబడి వున్నవో అవి అన్ని తమంతట తామే తమ సన్నిధికి వస్తున్నాయి అన్నాడు ములుపాక బుచ్చయ్య శాస్త్రి.

బ్రౌన్ ప్రతులను పట్టిచూస్తే అతని వద్ద పెద్ద గ్రంథాలయం వుండేదని తెలుస్తున్నది. కడపలో గజ్జెల రెడ్డి వద్ద గ్రంథాలయం వుండినట్లు బ్రౌన్ వ్రాతల వల్ల తెలుస్తుంది.

బ్రౌన్ కడపకు సంబంధించిన కొన్ని వ్యాసాలు వ్రాశాడు. కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని రామేశ్వరం గ్రామ కరణీకపు మిరాశి వివాదాల నేపథ్యానికి సంబంధించి రెండు సంపుటాలు తెలుగు, ఇంగ్లీష్ గ్రంథాలు వ్రాశాడు.

బ్రౌన్ కడప పేరును ఆంగ్లంలో Cuddapah అని వ్రాయడానికి ఇష్టపడక Cadapa, Kadapa అని వ్రాసేవాడు.


చరిత్రకు సంబంధించిన మెకంజీ కైఫీయత్తులను సేకరించి శుద్ధ ప్రతులను వ్రాయించి చరిత్ర కుపయుక్తమైన వాస్తవాల నెన్నింటినో అందజేశాడు.

డేవిడ్ బ్రౌన్, కాలే దంపతుల రెండవ సంతానముగా 1798 నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించాడు బ్రౌన్. తండ్రి డేవిడ్ బ్రౌన్ కలకత్తాలోని ఫోర్ట్ విలియమ్‌లో క్రైస్తవ మత ప్రచారకుడుగ వుండేవాడు. అతడు బహుభాషా కోవిదుడు. తండ్రి చనిపోయేనాటికి బ్రౌన్ 14 ఏళ్లవాడు. తల్లి పిల్లలతో లండన్ వెళ్లగా బ్రౌన్ లండన్‌లోని హెయిల్‌బరీ కళాశాలలో చదువు కొన్నాడు. వివిధ పదవులలో రాణించిన సి.పి. బ్రౌన్ చివరి దశలో లండన్ యూనివర్సిటీలో తెలుగు భాషా చార్యుడుగా పనిచేసి 1884 డిశంబరు 12వ తేదీన ఎనభై యేడవ ఏట దివంగతుడయ్యాడు.

బ్రౌన్ ఆంగ్లేయుడు, అవివాహితుడు, జీవితాంతం తెలుగు భాషా సాహిత్యాలు తన ఊపిరిగా జీవించిన యోగమూర్తి. ఆర్జించిన ప్రతి పైసాను తెలుగు సాహిత్యోద్ధరణకు, పండిత పోషణకు గ్రంథ ప్రచురణకు వినియోగించాడు. నిజానికి బ్రౌన్, తెలుగు సాహిత్య రంగంలో తొలి పరిశోధకుడుగా గ్రంథ సంపాదకుడుగా, కీర్తింపదగినవాడు. తెలుగు నాట రవాణా సౌకర్యాలు, ముద్రణాలయాలు, అక్షరాస్యత అంతంత మాత్రంగా వున్న కాలంలో తెలుగు వెలుగును దేశాంతర వ్యాప్తి కావించిన సాహిత్యయోగి చార్లెస్ ఫిలిప్ బ్రౌన్.


345408

# కడప జిల్లాలో పర్యాటక స్థలాలు




ఆధారగ్రంథం కడపోత్సవాలు-2005

RS
894.813108
N164
UNIVERSITY TIRUPA


అధారగ్రంధం కడపోత్సవాలు
2005
కడప ఘనతను ఎలుగెత్తి చాటుదాం!